సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
సోమవారం 04 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 217
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM




## ఈ నెల 15 నుంచే ఫాస్టాగ్ యాన్యువల్ పాస్



నేషనల్ హైవేలపై జర్నీ చేయాలంటే టోల్ ఫీజు చెల్లించాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయలేం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది. ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు చేసింది. ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్‌ను తీసుకొచ్చింది.

మిగతా 2 లో..





## ఎన్నికల కమిషన్ ఆహ్వానం

ఢిల్లీకి వెళ్లనున్న బీఆర్ఎస్ నేతల బృందం

ఢిల్లీలోని నిర్వచన్ సాధన్ ప్రధాన కార్యాలయంలో ఆగస్టు 5 మధ్యాహ్నం 3:00 గంటలకు దేశంలోని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందాన్ని భారత ఎన్నికల కమిషన్ అధికారికంగా ఆహ్వానించింది. ఈ ప్రతినిధి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. తారకరామారావు

మిగతా 2 లో..



## రాష్ట్రపతితో మోదీ, అమిత్ షా భేటీ

భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో భేటీ కావడం ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరి వరుస భేటీల వెనక కారణాలు తెలియనప్పటికీ గంటల వ్యవధిలోనే ఇరువురు కీలక నేతలు రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన కేంద్ర మంత్రి అమిత్ షా, ద్రౌపదీ ముర్ముతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. ఫొటోను కూడా షేర్ చేశాయి. అంతకుముందు మధ్యాహ్న సమయంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఆ విషయాన్ని కూడా

మిగతా 2 లో..



## బాహుబలి సీన్ రిపీట్..

యూపీలోని ప్రయాగ్ రాజ్ లో దృశ్యం

దేశమంతట కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. ఈ క్రమంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్ లో కుండపోతగా వానలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అంతా అస్త వ్యస్తంగా మారిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయిపోయాయి. జనాలు బైటకు వెళ్లాలంటేనే భయంతో వణికిపోతున్నారు. రోడ్లన్నినీళ్లతో నిండుకుండల్ని తలపిస్తున్నాయి. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వానలతో గంగా నది ఉగ్రరూపం దాల్చింది. అయితే.. వరదతో యూపీలోని పలునగరాలు నీళ్లలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా ప్రయాగ్ రాజ్ లో భారీ వరద నీరు నివాస సముదాయంలో వచ్చింది. అయితే.. ఒకచోట మెడవరకు ఉన్న నీటిలో నుంచి తమ నవ జాత శిశువును తల్లిదండ్రులు మరో ప్రదేశానికి తీసుకెళ్లారు. చోటా బఘాడా ప్రాంతానికి చెందిన దంపతులు తమ నవజాత శిశువును ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అష్టకష్టాలు పడ్డారు. పీకల్లోతున్న వరద నీటిలో వారిద్దరూ చిన్నారిని తీసుకెళ్తున్నారు. అక్కడున్న కొంత మంది ప్రజల అవస్థల్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. దీనిపై యూపీలోని అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.

# ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చు

- ముస్లిం మైనార్టీలను బీసీ కోటాలోకి చేర్చడమేంటి?
- కాంగ్రెస్‌తో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు
- మరికొన్ని రోజుల్లో పార్టీ స్వరూపమే మారిపోతుంది
- బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు



కరీంనగర్‌లో విభేదాలే తప్ప వర్గపోరు లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు అన్నారు. ఈటలపై ఎక్కడా వ్యతిరేక పోస్టులు రాలేదని.. ఆయనతో అన్ని విషయాలు చర్చించినట్లు తెలిపారు. వలసనేతలకు పార్టీలో అవకాశాలు లేవు అనేది అవాస్తవమని.. ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని.. ముస్లిం మైనార్టీలను బీసీ కోటాలోకి తేవడం కరెక్ట్ కాదన్నారు. 42శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు వాటా ఇస్తే ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదని.. మరికొన్ని రోజుల్లో పార్టీ స్వరూపమే మారిపోతుందని వ్యాఖ్యానించారు. హైడ్రాకు వ్యతిరేకంగా ఎక్కువ పోరాడింది బీజేపీయేనని.. హైడ్రాపై ఈటల తీసుకున్న స్టాండ్ బీజేపీదేనని చెప్పారు. కుల ఆధారాంగా బీజేపీలో నియామకాలు ఉండవన్నారు. తనలో ఫైర్ ఇప్పుడే స్టార్ట్ అయ్యిందని.. పైకి మాత్రమే కామ్‌గా కనిపిస్తానని అన్నారు. మరోవైపు తెలంగాణలో జెండా పాతేందుకు కాషాయ పార్టీ ఎప్పటినుంచే కసరత్తు చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే అధికారం కోసం తీవ్రంగా ప్రయత్నించినా కమలం పార్టీకి దాదాపు 8 శాసనసబ సీట్లు దక్కాయి. మరింత కష్టపడితే అధికారం దక్కించుకోవచ్చని కమలనాథులు లెక్కలు వేసుకుంటున్న సమయంలో జూబ్లీహిల్స్‌లో బైపోల్ బీజేపీకి మంచి అవకాశంగా మారింది. ఇక్కడ బైపోల్‌లో గెలిస్తే.. గ్రేటర్‌లో పాగా వేయ్యొచ్చని ఆలోచన చేస్తోంది. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవచ్చని హైకమాండ్ భావిస్తోంది. అయితే బైపోల్‌లో ఒంటరిగా వెళ్లకుండా కూటమిగా వెళ్లాలనే ఆలోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే టీడీపీ నేతలతో బీజేపీ నేతలు చర్చించినట్టు ప్రచారం సాగుతోంది. ఇప్పటికే రెండు పార్టీలకు చెందిన జాతీయ స్థాయి నాయకత్వం హస్తినలో ఒకసారి చర్చలు చేసినట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టేందుకు ఇదే కరెక్ట్ టైమ్ అని బీజేపీ పెద్దలు

మిగతా 2 లో..

## రెండురోజులపాటు దంచి కొట్టనున్న వానలు

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నాలుగైదు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. 30 కిలోమీటర్ల నుంచి

మిగతా 3 లో..

## ముగిసిన అమర్ నాథ్ యాత్ర..

కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. అయినా.. భక్తులు పట్టువిడవకుండా అమర్ నాథుని దర్శనానికి బయలు దేరారు. అయితే భారీ వర్షం కారణంగా యాత్రా మార్గాలు చాలా మటుకు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా బాల్టాల్, పహల్గాం మార్గాల్లో మరమ్మతు పనులు

మిగతా 2 లో..



## టారిఫ్‌లలో ఏ మార్పు ఉండదు

- సుంకాలు తగ్గించే పసక్తేలేదు
- అమెరికా వాణిజ్య ప్రతినిధి వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలపై విధించిన సుంకాలు ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. ఆగస్టు 1, 2025 గడువులోపు కెనడా, బ్రెజిల్, భారతదేశం, తైవాన్, స్విట్జర్లాండ్ దేశాలపై ట్రంప్ కొత్త టారిఫ్ రేట్లను నిర్ణయించారు. ఈ సమయంలో అమెరికా ట్రేడ్ ప్రతినిధి జేమిసన్ గ్రీర్ ఆదివారం (ఆగస్టు 3, 2025) నాడు ఏ దేశాలపై ట్రంప్ సుంకాలు విధించారో, అందులో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అమెరికా న్యూస్ ఛానల్ సిబిఎస్ నివేదిక ప్రకారం, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. చాలా దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించిన సుంకాలు అలాగే ఉంటాయన్నారు. ట్రంప్ కెనడా నుండి వచ్చే అనేక ఉత్పత్తులపై 35 శాతం, బ్రెజిల్ మీద 50 శాతం, భారతదేశం నుంచి వచ్చే ఉత్పత్తులపై

మిగతా 2 లో..

## ఆగస్టు 7న ఇండియా కూటమి కీలక భేటీ

గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్

మిగతా 2 లో..

# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

- ఏఐ పురోగతి వేగం చాలా ఆశ్చర్యపరిచింది
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి

మిగతా 2 లో..



## డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్

అవుటర్ రింగ్ రోడ్డుపైకి మరింత అనుసంధానం

హైదరాబాద్ మహానగరానికి మణిహారం అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్). అలాంటి ఓఆర్ఆర్ నగరం చుట్టూ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. కారు ఎక్కి ఓఆర్ఆర్ మీదకు వెళితే చాలు అరగంటలో అనుకున్న ప్రదేశానికి వెళతారు. అయితే నగరం విస్తరిస్తున్న వేళ అవుటర్‌కు వేరే కనెక్టవిటీ రోడ్లను నిర్మించాలని సంబంధిత శాఖ భావిస్తోంది. అందులో భాగంగానే విస్తరణకు కూడా అడుగులు వేసింది. ఇందులో భాగంగా దక్షిణ హైదరాబాద్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డుపైకి మరింత అనుసంధానం పెరగనుంది. పాత నగరం చుట్టు పక్కల చాలా ప్రాంతాల నుంచి అటు ఎయిర్‌పోర్టుకు, ఇటు ఐటీ కారిడార్‌కు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలు ఏర్పడుతుంది. బుద్వేల్ కొండపై మొత్తం 182 ఎకరాల్లో హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తున్న భారీ లేఅవుట్ నుంచి నేరుగా ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ కూడా జరుగుతోంది. దీనిలో భాగంగా తొలిసారి అవుటర్‌పైకి డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మిస్తున్నారు. రెండు ప్రవేశ, రెండు నిష్క్రమణ

మిగతా 2 లో..

## యూపీలో ఘోర ప్రమాదం..

- కాలువలోకి దూసుకెళ్లిన కారు
- 11మంది మృతి, నలుగురికి గాయాలు



ఉత్తరప్రదేశ్‌లో ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళుతున్న ఒక వాహనం అదుపుతప్పి కాలువలో పడటంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన గోండా జిల్లాలో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయపడ్డారు. మోతిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహగావ్ గ్రామానికి చెందిన 14 మంది ఒక బొలెరో వాహనంలో ఖర్గుపూర్‌లోని పృథ్వీనాథ్ ఆలయానికి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## సోలార్ కంపెనీలను ప్రోత్సహించాలి

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఏపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉ త్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉ ంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉ ంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చు

మొదటిపేజీ తరువాయి..

భావిస్తున్నారట. గతంలో ఇక్కడ టీడీపీ విజయం సాధించడంతో ఇప్పటికి ఆ పార్టీకి కొంత ఓటు బ్యాంకు ఉందని గెలుపులో తమ్ముళ్ల ప్రభావం ఉంటుందని స్దానిక నేతలు భావిస్తున్నారు. సెటిలర్లు ఎక్కువ టీడీపీ వైపు మొగ్గు చూపుతారని ఆ పార్టీతో కలిసి వెళ్లితే విజయ నేతలు ఉన్నట్టు సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపు లక్షా 20 వేల మందికి పైగా ముస్లిం ఓటర్లు ఉండటం ఇందుకు కారణంగా చెబుతున్నారు. కానీ ఇక్కడ సెటిలర్ల మనసు గెలుచుకుంటే గెలవడం ఈజీ అనే అంచనాకు వచ్చినట్టు సమాచారం. అందుకే కూటమిగా పోటీ చేసే



తీరాలకు చేరుకోవచ్చని బీజేపీ సీనియర్లు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే గ్రేటర్ బీజేపీ నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నారు. ఓవైపు మాధవీలత, మరోవైపు లంకల దీపక్ రెడ్డి జూబ్లీహిల్స్‌ను చుట్టేస్తున్నారు. ఒకవేళ పార్టీ హైకమాండ్ టికెట్ ఇస్తే..తమ అధృష్టాన్ని పరిక్షించుకోవాలని అనుకుంటున్నారు. అయితే ఒంటరిగా వెళితే ఆశాభంగం తప్పదన్న భావనలో రాష్ట్ర బీజేపీ ఆలోచనలో బీజేపీ నేతలు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి పార్టీల పాలన సాగుతోంది. జూబ్లీహిల్స్‌ఎన్నికల్లోనూ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ప్రజల ముందుకు వెళ్లితే విజయం సాధించవచ్చని లెక్కలు వేసుకుంటున్నట్టు టాక్ వినిపిస్తోంది. 2014 ఎన్నికల్లో మాగంటి గోపినాథ్ అప్పట్లో బీజేపీ, టీడీపీ కూటమి తరుపున విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ లో జాయిన్ కావడంతో ఇక్కడ టీడీపీ ఓటు బ్యాంక్ కాస్త తగ్గింది. అయినప్పటికీ గెలుపు ఓటముల్లో ప్రభావం చూపుతామని అంటున్నారు. కూటమికి చెందిన మూడు పార్టీల ఓటు బ్యాంక్ తో సులభంగా విజయం సాధించవచ్చని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ గెలిస్తే త్వరలో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠం దక్కించుకోవచ్చని అంచనాలో రాష్ట్ర బీజేపీ పెద్దలు ఉ న్నట్టు ప్రచారం సాగుతోంది. అటు ఢిల్లీ పెద్దలు కూడా బైపోల్‌లో సత్తా చాటితే రాబోయే ఎన్నికల్లో పార్టీ తన ప్రభావం చూపుతుందని అనుకుంటున్నారట. ఈసారి గత ఎన్నికల మాదిరిగా మూడో స్దానానికే పరిమితమైతే భవిష్యత్తులో తెలంగాణలో అధికారం చేపట్టడం కలగానే మిగులుతుందని భావిస్తున్నారట. అందుకే ఈసారీ ఎలాగైనా అధికారం కోసం గట్టిగా ప్రయత్నించాలని బీజేపీ పెద్దలు చెప్పినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందనేది టాక్. దాన్ని క్యాచ్ చేస్తే గెలుపు నల్లేరుమీద నడక అవుతుందని పార్టీ నేతలతో హైకమండ్ పెద్దలు చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు గ్రేటర్‌లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈసారి ఖచ్చితంగా మేయర్ పీఠం దక్కించుకోవాలని కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. గత ఎన్నికల్లో 43 సీట్ల గెలుచుకుని విపక్ష పార్టీలను ఖంగు తినిపించారు. ఇంకాస్తా కష్టపడితే సగానికిపై సీట్లు తమ ఖాతాలో వేసుకోవచ్చని భావిస్తున్నారు. అందుకోసం ఇప్పటికే కూటమిగా వెళితే భవిష్యత్తు ఎన్నికల్లో గ్రేటర్ పీఠం కాషాయ జెండా రెపరెపలాడటం పక్కా అంటున్నారు. అందుకే బైపోల్‌ను కమలం నేతలు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తోంది. మొత్తంమీద జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్దిని రంగంలోకి దింపేందుకు బీజేపీ సిద్దమవుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల కోసం ఫైట్ చేస్తోంది. ఈ క్రెడిట్‌ను రేవంత్ రెడ్డి ఖాతాలో పడకుండా.. కమలం పార్టీ పెద్దలు బీసీ నేతకు టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారట. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రెండు పార్టీలను దెబ్బతీయడంతో పాటు నిజమైన బీసీ పార్టీ తమదేనని ముద్ర వేసుకునేందుకు బీజేపీ పెద్దలు సరైనా అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే కూటమి వెళితే.. బీఆర్ఎస్ తెలంగాణ పై ఆంధ్రా పెత్తనం అని చెప్పి ఓటర్లను డైవర్షన్ చేసే అవకాశాలు లేకపోలేదు. ఇది బీజేపీ ఓటు బ్యాంకు గండి కొట్టి మొదటికే మోసం వచ్చే పరిస్థితులున్నాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ ఒంటరిగా తాడో పేడో తేల్చుకోవాలని బీజేపీ హార్డ్ కోర్ అభిమానులు చెబుతున్నారు. గట్టిగా ప్రయత్నిస్తే కూటమి మద్దతు లేకుండా బీజేపీ గెలిచే అవకాశాలున్నాయి. కూటమి వెళితే మాత్రం అంతే సంగతులని కింద స్థాయి కార్యకర్తలు చెబుతున్న మాట. మరి అధిష్ఠానం ఈ విషయాన్ని చెవికి ఎక్కించుకుంటుందా అనేది చూడాలి.

## డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్

మొదటిపేజీ తరువాయి..

మార్గాలతో రెండు లైన్లతో ఈ మార్గాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ పనులను హెచ్ఎండీఏ శరవేగంగా చేపడుతోంది. ఈ ఏడాదిలోనే అందుబాటులోకి తేవాలనేది హెచ్ఎండీఏ ప్రణాళిక రచిస్తోంది. ఇప్పటికే కోకాపేట వద్ద హెచ్ఎండీఏ అభివృద్ధి చేసిన 500 ఎకరాల నియోపోలీస్ లేఅవుట్‌తో అవుటర్‌ను అనుసంధానం చేశారు. ఇక్కడ 1.5 కిలోమీటర్ల పరిధిలో ట్రంపెట్‌ను నిర్మించారు. అటు గచ్చిబౌలి ఇటు ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఈ ట్రంపెట్ నుంచి నియోపోలీస్ లేఅవుట్‌కు చేరుకోవచ్చు. ఇదే తరహాలో బుద్వేల్ వద్ద కూడా నిర్మిస్తున్నారు. కొత్తగా హెచ్ఎండీఏ బుద్వేల్‌లో అభివృద్ధి చేస్తున్న భారీ లేఅవుట్‌తో ఈ ప్రాంతం రూపురేఖలే మారబోతున్నాయి. ఉస్మాన్‌సాగర్ పక్కనే ఈ భారీ లేఅవుట్‌ను సిద్ధం చేస్తోంది. తాజాగా ఇందులో మౌలిక వసతుల కోసం హెచ్ఎండీఏ రూ.380 కోట్ల నిధులను వెచ్చిస్తోంది. అంతర్గత రహదారులు, భూగర్భ కాలువలు, విద్యుత్తు ఇతర సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందులో భాగంగా లేఅవుట్ నుంచి నేరుగా అవుటర్ రింగ్ రోడ్డు పైకి చేరుకునేందుకు డబుల్ డెక్కర్ ఇంటర్ ఛేంజ్‌లు నిర్మాణం చేస్తోంది.

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

మొదటిపేజీ తరువాయి..

పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు.



ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉ ద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉ ద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉ ంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## టారిఫ్‌లలో ఏ మార్పు ఉండదు

మొదటిపేజీ తరువాయి..

25 శాతం, తైవాన్ పై 20 శాతం, స్విట్జర్లాండ్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై 39 శాతం సుంకాలు విధించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారతదేశంపై 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ఆ సుంకాలు అములోకి వస్తాయని పేర్కొన్న ట్రంప్ ఆర్డర్స్ మీద సంతకం సైతం చేశారు. సుంకాలు విధిస్తున్న సమయంలో భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీ అని అన్నారు. భారతదేశం చెబుతున్న దాని ప్రకారం, ఇంకా వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరుగుతున్నాయి. ట్రేడ్ డీల్ సంబంధించి అమెరికా




ప్రతినిధి బృందం ఈ నెలలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉ ంది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సన్నిహితుడు జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. 70 దేశాలపై సుంకాల రేట్లు పెరిగాయి. రాబోయే రోజుల్లో సుంకాల రేట్లపై చర్చలు జరిపి వాటిని తగ్గిస్తారా అని అడగ్గా, "అలాంటిదేమీ లేదు, రాబోయే రోజుల్లో అలా ఏం జరగదు. ప్రస్తుతం ట్రంప్ నిర్ణయించిన రేట్లు ఒప్పందాల ప్రకారం ఉన్నాయి. చాలా దేశాల మంత్రులు నాతో దీని గురించి మాట్లాడాలని భావించారు. వారు అమెరికాతో ఎలా భిన్నంగా పని చేయగలరు. ట్రంప్ టారిఫ్ లకు అనుగుణంగా నడుచుకోవడం తప్ప మరో మార్గం లేదు"జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. ఇటీవల చైనాతో వాణిజ్య ఒప్పందం పై సానుకూల చర్చలు జరిగాయి. "మేము సిబ్బంది స్థాయిలో, నా స్థాయిలో, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చలు జరిగాయి. మేము కొన్ని సాంకేతిక సమస్యలపై పని చేస్తున్నాము. త్వరలోనే వీటికి సంబంధించి టారిఫ్ ప్రకటిస్తాం" అన్నారు.

## రాష్ట్రపతితో మోదీ, అమిత్ షా భేటీ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రపతి వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతితో ప్రధానమంత్రి, హోంమంత్రి సమావేశాల వెనుక గల కారణాలు తెలియరాలేదు.ఇటీవల యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవులకు వెళ్లిన తర్వాత ప్రధానితో రాష్ట్రపతి సమావేశం ఇది మొదటిది. ప్రస్తుతం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. జులై 21న మొదలైన సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇటీవలే ఆపరేషన్ సిందూర్‌పై ఉభయ సభల్లో చర్చ జరిగింది. ఆ తర్వాత బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంపై పార్లమెంటులో ప్రతిష్టంభన నెలకొంది.అలాగే,



గతవారం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించాలని లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభ ఇంకా ఈ ప్రతిపాదనను చర్చకు తీసుకోలేదు. ఫిబ్రవరి 13న ఈశాన్య రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. మరోవైపు, భారత్ నుంచి ఎగుమతులపై 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురు కొనుగోలు కారణంగా జరిమానా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత కూడా ప్రధాని రాష్ట్రపతితో సమావేశం జరిగింది.

జూలై 21న జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య కారణాలను పేర్కొంటూ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన దాదాపు రెండు వారాల తర్వాత కూడా ఇదే జరిగిన సమావేశం. ఉపాధ్యక్షుడి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగుతుందని ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. ఉపాధ్యక్ష ఎన్నిక కోసం ఎలక్టోరల్ కాలేజీలో రాజ్యసభకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతోపాటు లోక్‌సభ సభ్యులందరూ ఉంటారు.

## ఆగస్టు 7న ఇండియా కూటమి కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి..

సిందూర్, భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజ్జే వెల్లడించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

బిహార్‌లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్‌కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు.

## ఈ నెల 15 నుంచే ఫాస్టాగ్ యాన్యువల్ పాస్

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 15 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే పాస్ తీసుకునే ముందు మీరు దానికి అర్హులా..? కాదా అనే విషయం తెలుసుకోవాలి. మీరు ఈ పాస్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. కానీ మీ వాహనం %వాహనాాచీ% డేటాబేస్‌లో చెల్లుబాటులో ఉ




ండాలి. ఫాస్టాగ్ స్టిక్కర్‌ను వాహనం యొక్క విండ్‌షీల్డ్‌పై అతికించాలి. వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు వంటి కొన్ని షరతులు ఉన్నాయి. ఫాస్టాగ్‌లో ఛాసిస్ నంబర్ మాత్రమే నమోదు చేస్తే.. దానిపై వార్షిక పాస్ ఇవ్వరు. దీని కోసం మీరు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేయించాలి.ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే చెల్లుతుంది. ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేసే ముందు %వాహనాాచీ% డేటాబేస్‌తో కన్ఫార్మ్ చేసుకుంటారు. ఒకవేళ వాణిజ్య వాహనం ఈ పాస్‌ను ఉపయోగిస్తే.. అది ఎటువంటి నోటీసు లేకుండా వెంటనే రద్దు చేయబడుతుంది.ఈ పాస్ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే యొక్క టోల్ ప్లాజాలలో మాత్రమే చెల్లుతుంది. మీరు రాష్ట్ర రహదారి లేదా స్థానిక సంస్థ నిర్వహించే ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌లో దీనిని ఉపయోగించలేరు.లేదు. ఈ పాస్ ట్రాన్స్‌ఫర్ అవ్వదు. ట్యాగ్ అతికించిన వాహనానికి మాత్రమే చెల్లుతుంది. పాస్‌ను ఇతర వాహనంలో ఉపయోగిస్తే వెంటనే రద్దు చేస్తారు.పేమెంట్ కట్టాక.. రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లు నేషనల్ హైవేలపై ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులు.. (ఏది ముందుగా పూర్తయితే అది) ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత.. పాస్ సాధారణ ఫాస్ట్‌ట్యాగ్‌గా మారుతుంది.

## ఎన్నికల కమిషన్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

నేతృత్వం వహించనున్నారు. కేటీఆర్‌తో పాటు పార్టీ కీలక నేతలు, మాజీ ఎంపీలు బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఉండనున్నారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కి, ఈసీఐ కార్యదర్శి అశ్విని కుమార్ మొహాల్ ఒక అధికారిక లేఖలో కోరారు. ఈ ఆహ్వానాన్ని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు కూడా పంపారు. ఢిల్లీలో జరగనున్న ఈ కీలక సమావేశంలో ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశముందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల తరుణంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ముగిసిన అమర్ నాథ్ యాత్ర..

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుంటంతో యాత్రను నిలిపివేస్తున్నట్టు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురీ తెలిపారు. అమర్ నాథ్ మంచు గుహలో యేడాది పొడువునా హిమానీ నదాలు.. మంచుతో కప్పబడి ఉంటుంది. అమర్ నాథ్ యాత్ర చేసేవాళ్లకు ఆరోగ్య ధృవీకరణ పత్రం తప్పనిసరి.అమర్ నాథ్ యాత్రను తిరిగి ప్రారంభించడం సాధ్యం కాదని క్లారిటీ ఇచ్చారు. ఆదివారం నుంచి అన్ని మార్గాల్లో యాత్రను నిలిపివేస్తున్నట్టు తెలిపారు. అమర్ నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 9 వరకు యాత్ర కొనసాగాలి. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగానే ముందస్తుగానే రద్దు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 4.10 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్‌ను సందర్శించినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది 5 లక్షల మంది అమరనాథ్ ఆలయాన్ని సందర్శించారు. హిమగిరుల్లో కొలువైన ఆ దేవదేవుడిని దర్శించుకొని తరలించాలని భక్తులు పరితపిస్తుంటారు. అమర్ నాథ్ మార్గంలో భారీ వర్షాలతో పాటు ఉగ్రవాదులు మాటు వేసి ఉన్నట్టు సమాచారం ఉంది. ఇప్పటికే ఆపరేషన్ మహాకాల్ పేరుతో పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ వారిని కేవలం 100 రోజుల్లోనే మట్టు పెడుతుంది. ఓ వైపు ఆపరేషన్ అలౌట్ లో భాగంగా ఇప్పటికే జమ్మూ కశ్మీర్ లో టెర్రరిస్టులను న్యూట్రలైజ్ చేశారు. భారత్ దెబ్బకు ఎవడైనా ఉగ్రదాడికి పాల్పడలంటే భయపడే పరిస్థితిలు తీసుకొచ్చారు. అమర్‌నాథ్ మంచు గుహ జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీ నగర్ నుంచి 141 కిలో మీటర్ల డిస్టన్స్ లో ఉంది. ఇది సీ లెవల్ కు 12,756 అడుగుల ఎత్తైన లోయలో ఈ మంచు గుహలో మహాశివుడు అమరనాథుడిగా కొలువై ఉన్నాడు. మొత్తంగా 2025 యేడాదిలో అమర్ నాథ్ యాత్రకు ఇక్కడితో పులిస్టాప్ పడిందనే చెప్పాలి.

సాక్ష్యం
రాష్ట్రీయం STATE
హైదరాబాద్
సోమవారం 04 ఆగస్టు 2025


## చిన్ని కృష్ణ మార్బల్, గ్రానైట్స్, టైల్స్ షాప్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

చౌటుప్పల్ ఆగస్టు 03 (సాక్ష్యం):
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు జయ భూమి వెంచర్ ప్రక్కన చిన్ని కృష్ణ మార్బల్%ు% గ్రానైట్స్, టైల్స్ షాప్ ను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాపు నిర్వాహకులైన గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలో వారు రాణించాలని అన్నారు. ఈ షాపు ప్రారంభోత్సవంలో మాజీ కౌన్సిలర్ కోయడ సైదులు, లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, గుండెబోయిన ఐలయ్య యాదవ్, జటంగి కృష్ణ యాదవ్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, గుండెబోయిన రవి యాదవ్, తదితరులు పాల్గొని నిర్వహణకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించాలి

చిట్యాల ఆగస్టు03 (సాక్ష్యం)
చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద గోపా ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ స్థాయి సమావేశం నిర్వహించడం



జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల18 న సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించాలన్నారు సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాల కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమకంటి వీరయ్య గౌడ్,వేణు గౌడ్, నకిరేకంటి శ్రీనయ్య, దంతూరి సైదులు గౌడ్, మారగొని రమేష్ గౌడ్,రేగులగడ్డ నరసింహ గౌడ్, మల్లేష్ గౌడ్,మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలకు, ఆయురారోగ్యాలకు గ్రామదేవతల ఆశీస్సులే...

### మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు
### ప్రభ బండి ప్రారంభించిన నాయకులు
### లక్ష్మీ నారాయణ రెడ్డి, వంగవీటి రామారావు

కోదాడ ఆగస్టు 3 (సాక్ష్యం)
గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమని







కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ఎడ్ల బండి ప్రభను ముస్తాబు చేసి భారీ ఊరేగింపుతో ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు పాడి పంటలకు ఆయుర్ ఆరోగ్యాలకు గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. పట్టణ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల బండి ప్రభ ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎడ్ల బండి భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. కాగా తొలుత ఎర్నేని ఇంటి వద్ద ప్రభ బండి ను టీపీసీసి డెలిగేట్ సీహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు ప్రారంభించారు కాంగ్రెస్ నాయకులు రావేల కృష్ణారావు పాల్గొన్నారు.



# ధర్మస్థలలో బయటపడుతున్న అస్థిపంజరాలు

## సిట్ దర్యాప్తులో షాకింగ్ నిజాలు వెలుగులోకి!

కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మస్థలలో జరుగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తవ్వకాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. రెండు దశాబ్దాలుగా వందలాది మందిని హత్య చేసి పూడ్చిపెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో, అధికారులు తవ్విన కొద్దీ పుర్రెలు, మానవ ఎముకలు బయటపడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిణామాలతో పవిత్ర క్షేత్రం చుట్టూ అలుముకున్న మిస్టరీ మరింత బలపడుతోంది. 1995 నుంచి 2014 మధ్యకాలంలో ధర్మస్థలలో పారిశు ధ్య కార్మికుడిగా పనిచేసిన ఓ వ్యక్తి, తాను వందలాది మృతదేహాలను పూడ్చిపెట్టానని జులై 3న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. లైంగిక దాడులకు గురైన మహిళలు, మైనర్ బాలికల మృతదేహాలు వాటిలో ఉన్నాయని, తన ప్రాణాలకు హాని ఉందని రక్షణ కోరడంతో కర్ణాటక ప్రభుత్వం ఐపీఎస్ అధికారి ప్రణవ్ మొహంతి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ అధికారులు ఆ కార్మికుడు చూపిన ప్రదేశాలలో తవ్వకాలు చేపట్టగా, ఆరోపణలకు బలం చేకూరుస్తూ మానవ అవశేషాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటివరకు గుర్తించిన 13 ప్రదేశాలలో ఆరింటిలో తవ్వకాలు జరపగా, ఇటీవల ఆరవ ప్రదేశంలో మరిన్ని ఎముకలు లభ్యమయ్యాయి. ఒకచోట చిరిగిన ఎరుపు రంగు జాకెట్‌తో పాటు లక్ష్మి అనే మహిళకు చెందిన పాన్ కార్డు కూడా దొరకడం దర్యాప్తులో కీలక ఆధారంగా మారింది.
ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే, నేడు జయన్ టి. అనే మరో సాక్షి ముందుకొచ్చాడు. 15 ఏళ్ల క్రితం 15 ఏళ్ల బాలిక మృతదేహాన్ని రహస్యంగా పూడ్చిపెట్టడం తాను చూశానని ఆయన చెప్పడంతో సిట్ అధికారులు ఆ దిశగా కూడా దర్యాప్తు ప్రారంభించారు.
మరోవైపు, ఈ కేసులో మీడియా కవరేజీని నిలుపుదల చేస్తూ గతంలో జారీ అయిన గ్యాగ్ ఆర్డర్‌ను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. 1995-2014 మధ్యకాలంలో ధర్మస్థల పరిసరాల్లో దాదాపు 250 మిస్సింగ్ కేసులు నమోదైనట్టు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. 2013 నాటి సౌజన్య అనే విద్యార్థిని హత్య కేసు అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజా ఆరోపణల నేపథ్యంలో పాత కేసుల దస్త్రాలు మళ్లీ తెరుచుకుంటున్నాయి. "ధర్మస్థల దేవాలయం శ్మశాన వాటికగా మారిపోయింది" అని సీపీఐ నేత నారాయణ తీవ్రంగా ఆరోపించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులను వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సిట్ దర్యాప్తు ముమ్మరంగా సాగుతుండటంతో, ఈ హత్యల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది త్వరలోనే తేలుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.




# భారత్ యుద్ధ రంగంలో కొత్త చరిత్ర

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి చాటిచెప్పింది
## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

గచ్చిబౌలిలోని వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమిసియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న త్రివిధ దళాలకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో ఆపరేషన్ సింధూర్‌తో మన ఆర్మీ కొత్త చరిత్రను లిఖించిందని ఆయన అన్నారు. అంతేకాకుండా శత్రుదేశమైన పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్ళి మరీ ఉగ్రవాదులను మట్టుబెట్టి మన పౌరుషాన్ని చాటిచెప్పిందని ఆయన తెలిపారు. ఇండియాలో మళ్ళీ టెర్రరిస్ట్ చర్యలు ఉంటే.. అది యుద్ధంగానే పరిగణిస్తామని భారత్ పాకిస్తాన్‌కు తేల్చి చెప్పిందని వివరించారు. తమ భూభాగంలోకి వచ్చే ధైర్యం ఎవరికి లేదని పాకిస్థాన్ ఇన్నాళ్లు అనుకునేది.. కానీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పాకిస్తాన్ లోపలికి చొచ్చుకు వెళ్లి.. వాళ్ల ఎయిర్‌బెస్‌లను నాశనం చేసిందని ఆయన అన్నారు. మన సైనికులు, డిఫెన్స్ శాస్త్రవేత్తల వల్లే ఆపరేషన్ సింధూర్ సాధ్యం అయ్యిందని వెంకయ్యనాయుడు తెలిపారు. కేవలం మూడు దేశాలను తప్ప.. ప్రపంచంలోని అన్ని దేశాలను టెర్రరిజానికి వ్యతిరేకంగా భారత్ ఏకం చేసిందని ఆయన అన్నారు.ఇండియా ఎకానమీ పడిపోతుందని కొందరు అంటున్నారు. మన దేశ ఎకానమి పెరుగుతుందని వాళ్లకూ తెలిసినప్పటికీ ఏదో మాట్లాడాలని ఇలా అంటున్నారు. వాళ్లకు కూడా త్వరలోనే అర్థం అవుతుంది మనం ఎక్కడున్నామో అని ఆయన అన్నారు. త్వరలోనే భారత్ వరల్డ్ 3%తీు% లార్జెస్ట్ ఎకానమీగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని వాడుకొని లబ్ధి పొందాలని కొందరు చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై కవిత సంచలన వ్యాఖ్యలు

కవిత ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై నల్గొండకు చెందిన నేత వ్యాఖ్యలు చేయడం వెనకాల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేత ఉన్నారని బాంబు పేల్చారు. అంతే కాకుండా.. నల్గొండలో పార్టీ ఓడిపోవడానికి కారణమైన వ్యక్తి ఈ రోజు నా గురించి కాంట్రవర్సీగా మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డను పట్టుకుని మాట్లాడుతుంటే.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.తన లెటర్ లీకేజీ వెనుకాల కూడా కొంత మంది కుట్రలు ఉన్నాయన్నారు. జగదీష్ గతంలో కవితపై చేసిన వ్యాఖ్యలపై కవిత కౌంటర్ లు ఇచ్చారు . కేసీఆర్ పెట్టిన దయ వల్ల పార్టీలో ఉన్న విషయం గుర్తు పెట్టుకొవాలన్నారు. నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపూట్ నేత తన గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. తనకు సీఎం రమేష్ తెలుసని.. కానీ ఇటీవల కాలంలో ఆయనతో మాట్లాడలేదన్నారు. తనను బద్నాం చేసి, పార్టీకి దూరం చేసి ఒంటరిని చేయాలని అనుకుంటున్నారని చెప్పారు. తాను కర్మ సిద్ధాంతను నమ్ముతానని, ఇలాంటి వ్యాఖ్యలు చేసి



కొంత మంది శునకానందం పొందొచ్చని అన్నారు. కానీ దేవుడు తప్పకుండా తిరిగి కొడ్తుందన్నారు. తనను నల్గొండ నుంచి ఆమె ఎవరు..?..ఈమె ఎవరు అని అంటుండూ.. చావు తప్పి కన్ను లోట్టపోయిన నేత.. తన గురించి మాట్లాడుతున్నాడని అన్నారు.ఇలాంటివన్ని బైటికొస్తాయని, ఇంటి ఆడబిడ్డమీద నీచమైన మాటలు మాట్లాడి బహిర్గతం చేసి, దీనిపై రాజకీయాలు చేస్తున్న వారి విషయాలు బైటకు వస్తాయన్నారు. సమయం వస్తే అన్ని విషయాలు ప్రజలకు నిజాలు తెలుస్తాయన్నారు.ఈ క్రమంలో గతంలో జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.. కవితను ఎవరు పట్టించుకోవట్లేదని, పార్టీ ఆమెను లైట్ తీసుకుందని మాట్లాడారు. ప్రస్తుతం కవిత ఈ కామెంట్స్ కు గట్టిగానే కౌంటర్ ఇచ్చారు.

# నీకున్న ఉద్యమ జ్ఞానానికి నా జోహార్లు

### బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

తెలంగాణ రాజకీయాలు మరోసారి హీట్ ఎక్కాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ లో ఇంటిపోరు రాజకీయాలు ముదిరి పాకాన పడిందని తెలుస్తొంది. గత కొన్ని నెలలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కేసీఆర్ కు రాసిన లేఖబైటకు వచ్చినప్పటి నుంచి తెలంగాణలో తరచుగా కవిత బీఆర్ఎస్ పై హాట్ కామెంట్లు చేస్తు అగ్గి రాజేస్తున్నారు. కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నాయన్నారు. ఆ తర్వాత కూడా పలు మార్లు పబ్లిక్ గానే బీఆర్ఎస్ విధానాల్ని ఎండగట్టారు.ఈ క్రమంలో తాజాగా.. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని లిల్లిపూట్ అన్నారు. అంతే కాకుండా.. కేసీఆర్



ఆయన్ను ఉద్యమంలోకి తీసుకొచ్చారన్నారు. అలాంటి వ్యక్తి ఒక ఇంటి ఆడబిడ్డను ఇష్టమున్నట్లు మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు. నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన వ్యక్తి, చావు తప్పి ఏదో లక్ లో గెల్చిన వ్యక్తి తనపై మాట్లాడటంపై కవిత సీరియస్ గా మాట్లాడారు. బీఆర్ఎస్ లోని ఒక బడా నేత ఇదంతా వెనుకుండీ నడ్పిస్తున్నాడని అన్నారు. ఈ క్రమంలో కవిత మాటలకు సోషల్ మీడియాలో వేదికగా ఎమ్మెల్యే జగదీశ్వర్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. 25 ఏండ్ల నుండి పార్టీలో క్రమశిక్షణ గల సైనికుడిగా ఉన్నానని జగదీశ్వర్ రెడ్డి అన్నారు. 2001 నుండి ఇప్పటివరకు ఉ మ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన గెలుపు ఓటములకు నాదే బాధ్యత..గెలిచినప్పుడు క్రెడిట్ తీసుకొని, ఓడిపోగానే పారిపోయే రకం కాదన్నారు. ఈ మధ్య చాలా సార్లు కేసీఆర్ గారిని కలిసాను, కవిత గురించి అసలు చర్చ జరగలేదన్నారు.తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లంటూ సెటైర్ లు వేశారు. అంతే కాకుండా.. కేసీఆర్ బద్ద శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లు నా గురించి మాట్లాడిన మాటల్ని.. మరొక్కసారి కవిత వల్లే వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నానంటూ ఎక్స్ వేదికగా పంచ్ లు వేశారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో ఈ ట్విట్ వార్ ప్రస్తుతం వార్తలలో నిలిచింది.ఒకవైపు తన గురించి తక్కువ చేసిన మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డిపై కవిత ఫైర్ అయ్యారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీలో ఉండి.. జగదీశ్వర్ రెడ్డి అదే పార్టీ అధినేత కూతురిపై పంచ్ లు వేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. దీనిపై ఒక్కొక్కరుగా కవితపై విమర్శలు చేయడం, ఇప్పుడు ఏకంగా జగదీశ్వర్ రెడ్డి ట్విట్ లు చేయడం రాజకీయంగా సంచలనంగా మారింది. దీనిపై గులాబీ దళపతి ఏవిధంగా రియాక్ట్ అవుతారో అన్న దానిపై పెద్ద చర్చ జరుగుతుంది.

## రెండురోజులపాటు దంచి కొట్టనున్న వానలు

మొదటిపేజీ తరువాయి..

40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, ఆసిఫాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి, వరంగల్, మహబూబ్ నగర్, జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందంటోంది. దీంతోపాటు అండమాన్ నికోబార్ దీవులకు పశ్చిమంగా మరో అల్పపీడనం ఏర్పడనుందని, అది కూడా బలపడితే తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు తెలంగాణలోని 33 జిల్లాల్లో కేవలం మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లోనే సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షాలు కురిసాయి. అటు ఈ యేడాదిలో రంగారెడ్డి, సిద్దిపేట, నారాయణ పేట, కొమరం భీమ్, వనపర్తి, వికారాబాద్, కరీంనగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబా బాద్, వరంగల్, నల్గొండ, హన్మకొండ, హైదరాబాద్, జోగులాంబ గద్వాల, జయశంకర భూపాలపల్లిలో సాధారణ వర్షపాతం నమోదు అయినట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. అటు సంగారెడ్డి, జగిత్యాల, కరీంనగర్, నిర్మల్, జనగామా, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో సాధారణంగా కంటే తక్కువ వర్షపాతం నమోదు అయింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సరాసరీ చూసుకుంటే తెలంగాణలో సాధారణ వర్షపాతం నమోదు అయింది.

## యూపీలో ఘోర ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

పూజల కోసం బయలుదేరారు. మార్గమధ్యంలో వీరి వాహనం సరయూ కాలువలోకి దూసుకెళ్లింది. వాహనం నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొందరు గ్రామ పెద్దకు విషయం చేరవేశారు.
సమాచారం అందుకున్న ఇటియాథోక్ పోలీసులు,



స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో మునిగిపోయిన వాహనం నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులలో పురుషులు, మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ జైస్వాల్ మాట్లాడుతూ, "ఆలయానికి వెళుతుండగా బొలెరో వాహనం కాలువలో పడిపోవడంతో 11 మంది మరణించారు. స్వల్ప గాయాలతో బయటపడిన నలుగురిని రక్షించి జిల్లా ఆసుపత్రికి తరలించాం" అని తెలిపారు.
ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ప్రయోజనాలను కేసీఆర్ విస్మరించారు

### కేసీఆర్ వల్లే ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది
### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయి, వాటిని ఏపీ వాడుకోవచ్చు" అని గతంలో కేసీఆరే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణను పక్కనపెట్టి, రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన మాటలతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.
నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఈ నెల 16 నుంచి కాపుగల్లులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కోదాడ ఆగస్టు 3 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం ఆవరణలో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు కోదాడ శాఖ అధ్యక్షుడు



పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కాపుగల్లు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. శతాధిక గ్రంథకర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బోధించిన జ్ఞానం ప్రకారం ఈ నెల 16న శ్రీకృష్ణ ప్రతిమకు గురుపూజతో వేడుకలు మొదలవుతాయన్నారు. 18వ తేదీన శ్రీకృష్ణ ప్రతిమను గ్రామంలో ఊరేగింపు నిర్వహించడంతో వేడుకలు ముగుస్తాయన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో ముత్తవరపు శైలజ, రాళ్ళబండి శైలజ, కన్నెబోయిన భాస్కర్, జాస్తి శివరామకృష్ణ, రమ్య, వంగాల మహేష్, విజయ, ఉల్లి రాము, అరుణ, దైద శ్రీనివాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కథల పోటీలలో ఎంపికైన "నాన్న కథ"

**నాన్న కథ రాసిన విద్యార్థి కురాకాల భావనకు పలువురు అభినందనలు**

చిట్యాల ఆగస్టు 03 (సాక్ష్యం):
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో బాలసాహిత్య పరిషత్ మాచిరాజు బాలసహిత్య పీఠం సంయుక్త ఆధ్వర్యంలో



నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలలో చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కురాకుల భావన రాసిన "నాన్న కష్టం"కథ బహుమతికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో ఈ పోటీలో 541లో ఈ కథ ఎంపిక కావడం విశేషం హైదరాబాద్ లోజరిగిన సభలో నగదుతో పాటు చందమామ కథల పుస్తకము మెమొంటోలను దక్షిణ భారత నేషనల్ బుక్ ట్రస్ట్ చైర్మన్ పత్తిపాక మోహన్ బాల సాహితీవేత్తలు దాసరి వెంకటరమణ,చొక్కాపు వెంకటరమణ, బుర్లె నాగేశ్వరరావు అఖిల వెంకటసుబ్బలక్ష్మి లు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తల్లిదండ్రుల వెంకటేశం కవిత మాట్లాడుతూ పిల్లలను కథా రచనలలో ప్రోత్సహిస్తూన్న పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు రచయిత్రి డా. ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు సిహెచ్ లింగస్వామి ఏ వెంకటేష్,ఎస్ లింగస్వామి,గర్నె శేఖర్ తదితరులు అవార్డు గ్రహీతను అభినందించారు.

# ఘనంగా కుమ్మరుల ఆధ్వర్యంలో శ్రావణమాస బోనాలు

చౌటుప్పల్ ఆగస్టు 03 (సాక్ష్యం)
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నీ తంగడపల్లి రోడ్ లో ఉన్న బంగారు





కట్ట మైసమ్మ తల్లికి ఆదివారం రోజున తంగడిపల్లి గ్రామ కుమ్మరి పరిధిలోని కుమ్మరి సంఘం మరియు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాలివాహన మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాసు, తాడూరి పరమేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము బోనాలను కుండలోనే తీసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా అమ్మవారి ఆలయాలలో పూజారులుగా ఉండే విధంగా జీవోను తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం (బిగ్ బజార్), ప్రధాన కార్యదర్శి సిలువేరు శ్రీకాంత్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిలువేరు యాదేశ్, గౌరవ సలహాదారులు సిలువేరు నరసింహ, సంఘం పెద్దలు సిలివేరు యాదయ్య, ఊశయ్య, కృష్ణ,శంకరయ్య, నరసింహ, జంగయ్య, బిక్షపతి, గాలయ్య, ముత్యాలు, సత్యనారాయణ, పెంటయ్య, శివ, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేయూత పథకం ద్వారా వికలాంగులకు పెన్షన్ అందజేయాలి...

సికింద్రాబాద్, ఆగస్టు 3 (సాక్ష్యం)
వికలాంగులకు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చెయ్యాలని పలువురు వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నీ మీదకు వారు నాచారంలో మాట్లాడుతూవికలాంగులకు రూ .6,000 చేయూత పెన్షన్ దారులకు రూ .4000 ఇవ్వాలని తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ అన్నారు.
ఎమ్మార్పీఎస్ వివెచ్ పి ఎస్ మరియు చేయూత పెన్షన్ దారులతో సమీక్షా సమావేశం నాచారం డా.అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశాన్ని ఉప్పల్ మండల ఇంచార్జ్ కోరిపాక అంజి మాదిగ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ నాయకులు జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ , జాతీయ నాయకులు కేశపాగా రాంచందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ " పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు.
అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు.ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉధృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు.దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు అన్నారు.కనుక నాచారం నుండి పెద్ద ఎత్తున అన్ని రకాల పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి ఎస్ నాచారం అధ్యక్షులు



రేవంత్ రెడ్డి గారు అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 13 నా వికలాంగుల మహాగర్జన సభ హైదరాబాద్ లో జరుగనుంది , దీనికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ గారు రాబోతున్నారని బూడిద గణేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి నాగరాణి , సీనియర్ నాయకులూ రమేష్ , సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ , చేయూత పెన్షన్ దారుల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి: ఎండి అమర రామ మోహన్ రావు

**మేము ఉద్యోగులం మాత్రమే ఖాతాదారులే బ్యాంక్ యజమానులు**

**ఖాతాదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి**

**ఎస్బిఐ లింకేజి తో1000 కోట్ల రుణాలు ఇప్పించాము డిఆర్డిఓ శ్రవణ్ కుమార్**

**నల్గొండ జిల్లాలో రెండు లక్షల జన్ ధన్ ఖాతాలు ఓపెన్ చేసాము: ఆర్ ఎం శివకృష్ణ బాబు**

చిట్యాల ఆగస్టు 3(సాక్ష్యం):
ఎస్బిఐ సేవలను ఖాతాదారుల సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బ్యాంకింగ్ సంస్థలో మేము ఉద్యోగులు మాత్రమేనని ఖాతాదారుల యజమానులని భారతీయ స్టేట్ బ్యాంక్ ఎండి అమర రామ మోహన్ రావు అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో భారత ప్రభుత్వంతో అనుసంధానంగా ఏర్పాటుచేసిన జన్ సురక్ష సంతృప్తత అవగాహన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఖాతాదారుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నామని ఎస్బిఐ సంస్థలు మేము ఉద్యోగస్తులం మాత్రమేనని ఖాతాదారులే యజమానులని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఎస్బిఐ భారత ప్రభుత్వ అనుసంధానంతో పీఎం జన్ సురక్ష బీమా యోజన, పీఎం అటల్ పెన్షన్ యోజన, పీఎం జీవన్ జ్యోతి వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఒక రోజుకి సగటున రూపాయ ఖర్చును





చెల్లిస్తే నాలుగు లక్షల బీమా సదుపాయాన్ని పొందవచ్చన్నారు. ఈ పథకాల వల్ల అత్యవసర పరిస్థితుల్లో కుటుంబానికి కొంత బాసటగా నిలుస్తాయని అన్నారు. ఖాతాదారులు వారి యొక్క ఖాతాను ఈ కేవైసీ చేసుకోవాలని అలాగే నామిని వివరాలను కూడా అందులో పొందుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారుల పేరిట ఫోన్ చేసి వివరాలు అడిగినప్పుడు తెలుపవద్దని అన్నారు. అనంతరం సిజిఎం సహదేవన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వంతో అనుసంధానంగా ఈ అవగాహన శిబిరాలను నిర్వహిస్తున్నామని జులై 01 నుండి సెప్టెంబర్ 30 వరకు ఈ శిబిరాలను భారతదేశ అంతట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎస్బిఐ సేవలు వినియోగించుకుంటూ మీ కుటుంబానికి రక్షణగా ఉండేలా పీఎం జన్ సురక్ష యోజన పథకాన్ని ఎంచుకుని అందులో నామిని వివరాలను కూడా పొందుపరచాలన్నారు. బ్యాంకులో ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది కానీ బ్యాంకు మారదు ప్రజలందరూ బ్యాంకు యజమానులు లేన్నారు. నల్లగొండ అదనపు డి ఆర్ డి ఓ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు లింకేజీ తో 1000 కోట్ల రుణాలు ఇప్పించామని ఎస్ హెచ్ జి సంఘాలకు 20 లక్షల రుణాలను ఇస్తున్నారని అలాగే సంఘ సభ్యులకు ఆర్బిఐ నియమానుసారంగా వ్యక్తిగతంగా 10 లక్షల రుణాలను అందేలా చూడాలని తెలిపారు. ఎస్బిఐ నల్లగొండ రీజనల్ మేనేజర్ శివ కృష్ణ బాబు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో 2లక్షల జన్ ధన్ ఖాతాలు ఉన్నాయని అందులో 1.33వేల ఖాతాలు యాక్టివ్ గా ఉన్నాయని దాదాపు 75 వేలకు పైగా ఖాతాలు పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం నూతనంగా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రుణాలను అందిస్తుందని ఈ పథకానికి జన్ ధన్ ఖాతా అవసరమని అందుకే ఖాతా పని చేయకపోతే ఇక్కడే ఆధార్ తో కేవైసీ చేసుకొని ఖాతాను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. గత కొద్ది నెలల క్రితం వేములపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల నాగమణి కి తన భర్త ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో పీఎం సురక్ష యోజన పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని అది వారి కుటుంబానికి కొంత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ 20 రూపాయల తో పీఎం సురక్ష యోజన పథకాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఎండి ఈకేవైసీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం లు వినోద్ కుమార్ సిన్హా, ప్రియా బ్రట మిశ్రా, వినోద్ కుమార్ కస్తూరి జిఎంలు సతీష్ కుమార్, రవికుమార్ వర్మ, చిట్యాల ఎస్బిఐ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం

## – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్

చౌటుప్పల్ ఆగస్టు 03 (సాక్ష్యం)
బీసీలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి స్థాపించబడిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్ అన్నారు, మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్ మునుగోడు, మండలంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బీసీ కులంలో చైతన్యం మరియు భావజాల వ్యాప్తి కోసం, మన ఆలోచన సమితి (మాస్) రెండో విడత జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 37 నియోజకవర్గ లలో, 350 గ్రామాలు మాస్ జెండాలు ఎగురవేయడం జరిగింది. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో 30 గ్రామాల్లో మాస్





జెండా ఎగురవేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా బీసీల ఐక్యత కోసం ఈ సంస్థ పోరాడుతుందని పేర్కొన్నారు. బీసీల జాతి సంపదను ఆర్థిక వనరులను చట్టసభల్లో వాటాను ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తూ రాజకీయ రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, బాతారాజు యాదగిరి రజక, కోడెం రాములు నేత, కొయ్యడ సురేష్ గౌడ్, గంజి లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేష్ శికిల మెట్ల ప్రభాకర్ కొప్పు రామకృష్ణ,బైకని నరేందర్ యాదవ్,రాసమల్ల సంపత్, సంజయ్, బద్దం సాయికిరణ్, మరియు విద్యావేత్తలు, బీసీ కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

# స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు

చౌటుప్పల్ ఆగస్టు 03 (సాక్ష్యం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, వలిగొండ రోడ్డు లోని అంబిటస్ ది స్కూల్ కు చెందిన విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ – 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన



స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ది స్కూల్ నుంచి 28 మంది పాల్గొనగా వారిలో 16 మంది విద్యార్థిని, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ – 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ , సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆదివారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండవసారి తమ విశేష ప్రతిభను కనబరిచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, పిఈటి ఉమాపతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష

చిట్యాల ఆగస్ట్ 03(సాక్ష్యం):
తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష ఆదివారం నాడు రామన్నపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎగ్జామినర్ పట్టేద సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చిట్యాల మండలం చెందిన తైక్వాండో క్రీడాకారులు 38 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి ముగ్గురు ఎల్లో బెల్ట్,నలుగురు ఎల్లో వన్ బెల్ట్,ముగ్గురు గ్రీన్ బెల్ట్,ముగ్గురు గ్రీన్ వన్ బెల్ట్,ఇద్దరు బ్లూ వన్ బెల్ట్ సాధించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎస్సై నాగరాజు పాల్గొని మాట్లాడుతూ తైక్వాండో క్రీడా అనేది అమ్మాయిలకే కాదు ఈ రోజుల్లో అబ్బాయిలు కూడా అవసరమే ఎందుకంటే ఆత్మ రక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుంది ఈ క్రీడలో రాణించిన వాళ్ళు ఏ క్రీడలునైనా రానించగలరని మంచి శరీర దాహుడ్యం కలుగుతారు ముఖ్యంగా ఉన్నత చదువులకు ప్రభుత్వ ఉద్యోగాలకు స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు పి ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే
### మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన మౌలాలి డివిజన్ కాలనీవాసులు



**బోయిన్పల్లి ఆగస్టు 3 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసిన గద్వాల్ వంశీ ముదిరాజ్, ఉస్మాన్ గార్ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఇమామే జమీన్ దట్టి, ఫ్రెండ్షిప్ బాండ్ కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీ లో డ్రైనేజ్ ఓవర్ ఫ్లో సమస్యను పరిష్కరించాలని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో గద్వాల వంశీ ముదిరాజ్ , ఉస్మాన్, శ్రావణ్ కుమార్, రెహమత్, మునీర్, జుబేర్, ఇర్ఫాన్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### స్టేట్ ఓపెన్ మీట్ 2025 స్పోర్ట్స్ నీట్
## కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే



**సికింద్రాబాద్ ఆగస్టు 03 (సాక్ష్యం న్యూస్)** సికింద్రాబాద్లోని జింఖానా గ్రౌండ్లో "మా ఆఫ్ సీజన్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 (నేషనల్ మాస్టర్ సాథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ) తరపున స్టేట్ ఓపెన్ మీట్ 2025 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్లో 35 సంవత్సరాల నుంచి 90 ఏళ్ల వయసు గలవారు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యంగా ఉండడం గొప్ప స్ఫూర్తిదాయకమని అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, ఒలంపిక్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, లక్ష్మి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో పలువురి చేరిక



**నర్సంపేట ఆగష్టు3 (సాక్ష్యం న్యూస్ ) :** చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించిన అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. బిజేపీ పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ ,కిసారి సాంభరాజు ,జిల్లా బిజెవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,శంకరం తండా బూత్ అధ్యక్షులు భూక్యా లచ్య ,లింగన్న,మహిళా మోర్చా మండల నాయకురాలు బానోత్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేటలో గౌడ జర్నలిస్టులకు సన్మానం




**నర్సంపేట ఆగష్టు 3 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణంలోని ఎస్సార్ కాలేజీ ఆవరణలో గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా )ఆధ్వర్యంలో ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియాలో ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షులు గొడిశాల సదానందం గౌడ్ ముఖ్య సలహాదారులు వడ్లకొండ రాజ గౌడ్ సహాయ కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్ లకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ , గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ గవర్నర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ గౌడ్ ,తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, కొయ్యెడి సనత్, గొడిశాల గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 177 మంది చిన్నారులకు విముక్తి
### - వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ఆగష్టు3 ( సాక్ష్యం న్యూస్ ) :** ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 177 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గత నెల జులై మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 177 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది. ఇందులో 149 మంది బాలలు, 28 మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణతో, ఇతర రాష్ట్రాలకు 97మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో గుర్తించిన 177 చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించడమైదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపించిషిప్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు






**హనుమకొండ ఆగష్టు3 (సాక్ష్యం న్యూస్ ) :** హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11 వ తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ అండర్ 20 ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పరుగు పందెం,లాంగ్ జంప్,హై జంప్ క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. 5000 మీటర్లలో పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన బాల బాలికల క్రీడాకారులను బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. రానున్నా రోజులలో వరంగల్ క్రీడా రంగానికి హబ్ గా మారుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానికంగా ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించారన్నారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ఆదేశాలు ప్రభుత్వం జారీ చేసింది. ఈ ప్రభుత్వం విద్యా,వైద్యం,వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడా రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించింది. ముఖ్యమంత్రి కి క్రీడలంటే మక్కువ ఎక్కువ. మా హయాంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉంది. వరంగల్ వేదికగా రాష్ట్ర స్థాయి క్రీడలకు నిర్వహించడం అభినందనీయం,స్థానికంగా ఎటువంటి అవసరం ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాను. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్,సారంగం క్రీడా ప్రతినిధులు, అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**కాకతీయ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ కాకతీయ కాలనీలో ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధానంగా స్థానిక సిక్కు సమాజ సభ్యులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ముందుగా అక్కడ నిర్మాణంలో ఉన్న సిక్కుల గురుద్వార్ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, అవసరమైన అన్ని అధికార అనుమతులు, సాంకేతిక సహాయాల కోసం తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మురిపించిన ముందస్తు సాగు.. ముఖం చాటేసిన ప్రభుత్వ యంత్రాంగం..
### – సాగునీటి కోసం పాఖాల రైతాంగం ఆరిగోస – పంట కాలువలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు





**నర్సంపేట ,ఆగష్టు 3( సాక్ష్యం న్యూస్ ) :** పాఖాల ఆయకట్టు కింద ఖరీఫ్ ముందస్తు సాగు అని హడావుడి చేసి మురిపించిన అధికార పార్టీ నాయకులు సాగు నీటిని అందించడంలో విఫలమై ముఖం చాటేశారని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బీఆర్ ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్ లాల్ అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు ప్రధాన ఆయకట్టు తుంగబంధం కాలువ చివరి పారకం గ్రామాలైన రాగంపేట, కొత్తూరు, రంగాపురం రైతుల పొలాలకు నీరు అందక ఎండిపోతున్నా నారుమల్లను, నెర్రబట్టిన దుక్కు మళ్లను స్థానిక రైతులతో కలిసి పరిశీలించిన బిఆర్ఎస్ మండల నాయకులు అదివారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు సాగు అని హడావుడి చేసిన ఎమ్మెల్యే అడ్రస్ లేకుండా పోయిండు.సాగునీరు అందక రైతులు ఆరిగోస పడుతుండ్రు. రైతుల పంట పొలాలకు నీళ్లు ఇచ్చే నాధుడు లేకుండా పోయారని విమర్శించారు. ఖానాపురం మండలంలో తలాపున నిండుకుండలా పాకాల సరస్సు ఉన్న ప్రధాన ఆయకట్టు కాలువైన తుంగబంధం, సంగె%శీ%, జాలుబంధం కాలువల ద్వారా సాగునీటిని అందించే నాథుడే లేక కాలువల కింద నారుమడులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తలాపున చెరువు పెట్టుకుని చేప నీటి కోసం ఏడ్చిన చందంగా పాకాల సరస్సులో 25 ఫీట్ల 6 ఇంచుల నీరు ఉన్న కాలువల్లో నీరు పారించలేని చేతగానితనంలో ప్రభుత్వం, అధికారులు ఉన్నారని ఆరోపించారు. పంట కాలువలు గుర్రపు డెక్కతో పూడుకు పోయాయని ,చివరి ఆయకట్టుకు చుక్క నీరు రావడంలేదని రైతులు గగ్గోలు పెడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు.వేసవి రెండవ పంటకు అనుకూలంగా ఖరీఫ్ పంట ముందస్తు సాగు చేయాలంటూ అధికార పార్టీ నాయకులు ఆర్భాటాలు, ప్రగడ్బాలతో జూలై 02 న సాగు నీటిని నర్సంపేట అధికార పార్టీ ఎమ్మెల్యేతో విడుదల చేస్తే నేటికీ సరిగ్గా నెల మీద నాలుగు రోజులైనా కాలువల చివరి ఆయకట్టు వరకు నీరు పారలేదంటే ప్రభుత్వ పనితీరు ఏలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. ముందస్తు సాగు అని నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే అడ్రస్ లేకుండా పోయిండని.. కాంట్రాక్టు పనుల కోసం ఎదురుచూసే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను పట్టించుకునే పరిస్థితిల్లో లేరని చివరికి రైతులు ఆదిలోనే ముంచే దాఖలాలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. నారు పోసుకుని దుక్కి దున్ని నాటు వేద్దామనుకుంటే చుక్క నీరు రాకపోవడంతో నాట్లు ఎండిపోతున్నాయని తెలిపారు.ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యే పై అధికారులపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులపై నమ్మకం లేక మండలంలోని రైతులందరూ వానల కోసం ఆకాశం వైపు ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కఠోర దీక్షతో 336 కోట్లతో పాకాల సరస్సుకు గోదావరి జలాలు తీసుకవచ్చి పాకాల సరస్సులో పోయిస్తే.. దాన్ని మెయింటెనెన్స్ చేసి నీళ్ళందించలేని చేతగానితనంలో అధికార పార్టీ నాయకులు ఉండడం సిగ్గుచేటు అని విమర్శించారు. అధికార పార్టీ నాయకులకు కాలువలపై అవగాహన ఏ మాత్రం లేదని.. అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్ పార్టీ నాయకులు జాటోత్ బాలు నాయక్ , పిన్నింటి తిరుపతిరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్ , బందారపు శ్రీనివాస్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రాము పార్టీ నాయకులు ముద్దంగుల సంపత్, జాటోత్ భద్రు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

### కల్మషం లేనిది.. కష్టాల్లో తోడుగా నిలిచేదే నిజమైన స్నేహం..





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** పాఠశాల విద్య ముగిసిన.. చిరిగిపోని స్నేహం వీరిది. ఐక్యమత్యంగా ఉంటూ సమాజానికి వితౌదిక సాయం చేయాలని కాంక్ష ఆ స్నేహితులది. బడిబాట నుంచి బాల్యమిత్రుల ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. శివంపేట మండలం ఉన్నత పాఠశాలలో 1998 –1999 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఉండడానికి ఏం కావాలి? డబ్బుంటే కుదరదు. మనిషి సంతృప్తిగా ఉండాలంటే ఏం కావాలి? విజయం దక్కితే సరిపోదు తన జీవితం పరిపూర్ణం కావాలంటే కుటుంబం ఒకటే చాలదు! మరి ఇంకేం కావాలి. తన సంతృప్తి సంతోషం సంపూర్ణత అన్నిట్లోనూ లోటు లేకుండా ఉండాలి అంటే?? నేను కావాలి.. తన సుఖ దుఃఖాలతో తోడుండేందుకు విజయాన్ని పంచుకునేందుకు కుటుంబంల కలిసి ఉండేందుకు ఓ మిత్రుడు కావాల్సిందే! ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు ఆరోగ్యంతో పాటు జీవితంలో కావలసినవి కోరుకున్నవి ఎన్ని దక్కిన కూడా మన పక్కన ఓ మిత్రుడు లేకపోతే బతుకు అంపషాయాల భారంగా మారిపోతుంది ఆ స్నేహం గురించి కొత్తగా చెప్పుకునేందుకు ఏముంది? స్నేహం విలువ జీవితం మీద దాని ప్రభావం ఎంతగానో ఉంటుందని అన్నారు. స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరసింహం, జై సింగ్, రాజు, శ్రీధర్ రెడ్డి ,అనిల్ ,సత్యనారాయణ, మహేష్ ,నాగేష్ మల్లేష్ ,కిరణ్ పెంటయ్య ,నవీన్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాలుగువ మహాసభలో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు






**నారాయణఖేడ్ ఆగష్టు 03( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్ర జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలు పార్టీని మరవడం లేదని తెలిపారు. ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీతోనే కొనసాగుతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, పేదవారి పక్షాన పోరాడే జెండా కమ్యూనిస్టు పార్టీ దేనిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో తాగు సాగునీటికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి నివేదిక పంపడం జరిగిందన్నారు. దాన్ని రాష్ట్రపతి ఆమోదం చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి బిజెపి స్వార్థం కోసం అడ్డుపడుతుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో తప్పు చేసిన ఎంతటి పెద్దవారినైనా, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద పవన్, రాష్ట్ర సభ్యులు ప్రకాష్ రావు జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, కార్యవర్గ రెహమాన్, తాజోద్దీన్, దత్తు రెడ్డి మెహబూబ్ ఖాన్, రుబీనా కౌన్సిల్ సభ్యులు చిరంజీవి పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, ఇసాక్, లింగం, సతీష్, ప్రేమ్ కుమార్ నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రెజ్లింగ్ పోటీలో రెండు బంగారు

## పతకాలు సాధించిన ధృవన్ సత్య వర్మ

– అభినందించిన పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, సాక్ష్యం** జాతీయ రెజ్లింగ్ పోటీలో హైదరాబాద్ కొండాపూర్ కు చెందిన బాల నటుడు (పుష్ప రాజ్ )ధృవన్ సత్య వర్మ.చత్తిస్ ఘడ్ లో నిర్వహించిన అండర్ 11 పోటీల్లో రాణించి రెండు బంగారు పథకాలను అందుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీ అభినందించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్,రాజమోహన్ రావు,రమేష్ యాదవ్,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఆన్‌లైన్ మాయలో చిక్కుకున్న స్నేహం

– ఖానాపురం ఎస్ఐ రఘుపతి



**ఖానాపురం ఆగష్టు3( సాక్ష్యం న్యూస్ ) :** ప్రస్తుత కాలంలో స్నేహం ఆన్ లైన్ మాయలో చిక్కుకుందని ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ .రఘుపతి అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఖానాపురం ఎస్ ఐ కి పలువురు యువతి, యువకులు ,విద్యార్థులు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ ను కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లో చాటింగ్ ఎక్కువగా చేసుకుంటున్నారు. దీంతో వ్యక్తిగతంగా కలుసుకోవడం తగ్గిందన్నారు. నిజమైన స్నేహం పెరిగేందుకు మిత్రులు ప్రత్యక్షంగా కలవడం అవసరం. కలిసి గడిపే సమయం భావోద్వేగాలను బలపరుస్తుంది. స్నేహ బంధాలను మరింత మెరుగుపరుస్తుంది. అందుకే, ఆన్ లైన్ లో మాత్రమే కాదు, నిజ జీవితంలో కూడా స్నేహితులతో కలిసే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గుండ్లపెల్లి విజయ్ ,వద్దె రాజశేఖర్, పలువురు విద్యార్థులు పాల్గోన్నారు.

## ఎస్ ఆర్ కళాశాలలో విద్యార్థిని మృతి





**హనుమకొండ (సాక్ష్యం న్యూస్ ) :** నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16)అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతోంది.కాగా విద్యార్థిని కుటుంబీకులకు ఎలాంటి సమాచారం అందించకుండానే మృత దేహాన్ని కళాశాల యాజమాన్యం వరంగల్ ఎంజీఎం కి తరలించారు. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజిఎంకు మార్చురీకి తరలించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని బాధిత బందువులు ఆరోపించారు. ఇదిఇలావుంటే మృతురాలు రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభ్యమైంది.కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాలని ఆ లేఖలో శివాని తన అవేదన వ్యక్తం చేసింది.

### హనుమాన్ దేవాలయానికి

## సౌండ్ సిస్టం అందజేసిన సంఘ సేవకులు

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గంగాయి పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం కు రోజు ఉదయం భక్తి గీతాలు పెట్టడానికి గాను యాంప్లిఫైర్ శివంపేట మండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ముల భాషయ్య కుటుంబ సభ్యులకు రూ 5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బామహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు పవనకుమార్ గుప్తా ,ఎమ్మార్పీఎస్ జిల్లా అదక్షులు చెట్లపల్లి యాదగిరి ,మన్నె సదానందం, హుస్సేన్, నరేష్, అర్జున్ ,మరియు యువకులు తదితరులు పాల్గన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

– ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
– 5న పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలవాయిదా తీర్మాణం
– 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా



**నారాయణఖేడ్ ఆగష్టు 03( సాక్ష్యం న్యూస్ )** బీసీ రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నారాయణఖేడ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి అసెంబ్లీలో బిల్లును అన్నిపార్టీల మద్దతుతో పాల్చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించడానికి కేంద్రానికి పంపిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం ఉలుకు పలుకు లేనివిధంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రం స్పందించి చట్టబద్ధత కల్పించాలనే డిమాండుతో ఈనెల 5న పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలు వాయిదాతీర్మానం ఇవ్వనుండగా రాష్ట్రం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీసీలతో 6న ఢిల్లీ జంతర్‌మంతర్‌వద్ద ధర్నా, 7న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా కోసం ఖేడ్ నియోజకవర్గంనుంచి ఇరవై మంది కార్యకర్తలు తరలివెళ్లనున్నారని ఆయన వివరించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గుర్రై ఆవు మృతి

**నారాయణఖేడ్, ఆగస్టు 3:( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన దుర్ఘటనలో ఓ ఆవు విద్యుత్ ఘాతానికి గుర్రై మృతి చెందింది. బాధితుడు మొహమ్మద్ హనీఫ్ వివరాల ప్రకారం... ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ కంచె (బెరడు) ఏర్పాటు చేయకపోవడం వల్ల వర్షం పడిన సమయంలో క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలకు ఆవు తాకి ఘాతానికి గుర్రై అక్కడికక్కడే మృతి చెందిందని వివరించాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆరోపించారు. వారు ముందుగానే చర్యలు తీసుకుని ఉంటే ఈ దుర్ఘటన జరగేది కాదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ కంచ ( బెరడు) లేదు కావున దయచేసి విద్యుత్ అధికారులు కంచ వేయగలరని రైతులు కోరుతున్నారు.



## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి





**వరంగల్ ఆగష్టు3 ( సాక్ష్యం న్యూస్ ) :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం గోనె కుమార్ స్వామి , ఏఐసీటియు రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు. ఏ ఐ సి టి యు జిల్లా ప్లీనరీ సమావేశము ఎం సి పి ఐ యు వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముక్కెర రామస్వామి ఎండి మసూక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం గోనె కుమార్ స్వామి , ఏఐసీటియు రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్ హాజరై మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక చట్టాలను హక్కులను 8 గంటల పని దినాలను సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి వ్యతిరేకంగా హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి యజమానులకు పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు తేవడం జరిగిందన్నారు వీటి మూలంగా యావత్ కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు ఈ విధానాల మూలంగా కార్మిక వర్గం ఆందోళన చెందుతూ సంఘం పెట్టుకునే హక్కు వేతనం పెంచమని హక్కు పని భద్రత ఈ ఎస్ ఐ పి ఎఫ్ తదితర హక్కులను కాలరాసే ప్రయత్నం చేసింది అన్నారు ఒక పక్కన కార్మిక వర్గం చాలీచాలని వేతనాలతో పని భద్రత కరువై దుర్భరమైన జీవితాలు గడిస్తా ఉంటే బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై కార్మిక వర్గంపై నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ మోయలేని భారాలు మోపుతుందన్నారు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కూడా బిజెపి ప్రభుత్వం భంగం కలిగిస్తూ ఈ దేశాన్ని అధోగతిపాలు చేయడం కోసం ముమ్మరప్రయత్నం కొనసాగిస్తున్నా అన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా వరంగల్ జిల్లాలో ఉన్న వివిధ రంగాల కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యల కోసం హక్కుల కోసం కనీస వేతనాల కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేసి వారి సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు సమావేశంలో ఆటో బిల్డింగు షాప్ వర్కర్స్ బీడీ మున్సిపాలిటీ మిల్లు అమాలి ఇటుక బట్టీలు రంగాల కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఏం సాగర్ కన్న వెంకన్న ఎండి మహబూబ్పాషా ఎగ్గని మల్లికార్జున్ గణపాక ఓదెల్ రత్నం బావు రామస్వామి యాదగిరి మనోహర్ రాజేందర్ వినయ్ సుధాకర్ ఎస్ డి బాబా ముస్తఫా నాగరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ విజయవంతం

వెనుకబడిన నారాయణఖేడ్ నియోజకవర్గానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి – కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







**నారాయణఖేడ్ ఆగష్టు 03( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్ర జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలు పార్టీని మరవడం లేదని తెలిపారు. ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీతోనే కొనసాగుతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, పేదవారి పక్షాన పోరాడే జెండా కమ్యూనిస్టు పార్టీ దేనిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో తాగు సాగునీటికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి నివేదిక పంపడం జరిగిందన్నారు. దాన్ని రాష్ట్రపతి ఆమోదం చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి బిజెపి స్వార్థం కోసం అడ్డుపడుతుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో తప్పు చేసిన ఎంతటి పెద్దవారినైనా, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద పవన్, రాష్ట్ర సభ్యులు ప్రకాష్ రావు జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, కార్యవర్గ రెహమాన్, తాజోద్దీన్, దత్తు రెడ్డి మెహబూబ్ ఖాన్, రుబీనా కౌన్సిల్ సభ్యులు చిరంజీవి పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, ఇసాక్, లింగం, సతీష్, ప్రేమ్ కుమార్ నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీగర్భ, ప్రసూన, శ్రీచక్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు పంపిణీ



**కోదాడ ఆగస్టు 3 (సాక్ష్యం)** కోదాడలో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయం వద్ద శ్రీగర్భ, ప్రసూన, శ్రీచక్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఉష్ణోగ్రతల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం మజ్జిగ, పండ్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ షాబుద్దీన్, శ్రీనివాస్, ఉమర్, రఫీ, వెంకటేశ్, బాబు, ఖాజా, హర్షిద్ పాల్గొన్నారు.

### అనాహా డెర్మ క్లినిక్ ఆర్థో క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్









**సికింద్రాబాద్, ఆగస్టు 3 (సాక్ష్యం)...** నాచారం ప్రధాన రహదారిపై అనాహా డెర్మ్, ఆర్థో క్లినిక్ ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. హాస్పిటల్ ఏర్పాటు డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ సుష్మ సుకృతి, ఆర్థో డాక్టర్ డి. ప్రదీప్ వర్మ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాచారంలో చర్మ సంబంధిత, ఆర్థో సంబంధిత సమస్యల కొరకు ఈ క్లినిక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమన్నారు. పేద పేషెంట్లు వస్తే వారికి వీలైనంత తక్కువ ఖర్చులో వైద్యం అందించాలని సూచించారు. డాక్టర్ సుష్మా సుకృతి (ఎమ్బీబీఎస్) ఎండి–డివిఎల్ (ఉస్మానియా), డిఎన్ బి.డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ సేవలు– మొటిమలు, జుట్టు రాలడం, సోరియాసిస్, పిల్లల చర్మ సమస్యలతో పాటు, ఆర్థో సమస్యలపై డాక్టర్ డి.ప్రదీప్ వర్మ (ఎంబీబీఎస్) వైద్యం అందచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల రఘు ప్రసాద్ , డా.సామల రంగ, శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కాలేరు జై నవీన్, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం బాగుంటేనే మనం బాగుంటాం: మంత్రి శ్రీధర్ బాబు



**సికింద్రాబాద్ ఆగస్టు 3 (సాక్ష్యం)..** మన చుట్టూ ఉండే సమాజం బాగుంటేనే మనం బాగుంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే మన ఆలోచన తీరు మారాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం "ఐ – ఫోకస్" మిషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ మిని శిల్పారామంలో నిర్వహించిన "మైత్రి వారధి" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మనం నడక నేర్చింది మొదలు చివరి శ్వాస వరకూ మన కోసం పరుగులు పెడుతూనే ఉన్నామని, ఈ ప్రయాణంలో సమాజం గురించి పట్టించుకునే తీరిక ఉండటం లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సమాజం అంటే కేవలం నలుగురు మనుషులు కాదు. మన చుట్టూ ఉండే మనుషులు అని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మనలో చాలా మంది సమాజం కోసం ఏదో చేయాలని అనుకుంటారని , కానీ... నా ఒక్కడి వల్ల ఏమవుతుందిలే అనుకుంటూ వెనకడుగు వేస్తుంటారన్నారు. అదే మన పెద్ద బలహీనత అన్నారు. నిజానికి ఒంటరిగా ఏం సాధించలేమని, అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే మార్పు సాధ్యం అవుతుందన్నారు. యువత తలుచుకుంటే అసాధ్యం అంటూ ఏదీ లేదన్నారు. వారు తమ శక్తిని వెలికి తీసి, దాన్ని సమాజం కోసం వినియోగిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయన్నారు. ఆ దిశగా అడుగు వేయాలని యువతకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికి యువ శక్తి తోడైతే శక్తిమంతమైన, ఆదర్శవంతమైన తెలంగాణ నిర్మితమవుతుందన్నారు. మీ కలలు నిజమయ్యేలా మా ప్రభుత్వం ఒక వారధిగా ఉంటుందని యువతకు హామీ ఇచ్చారు. మీరు ముందుకు నడవండి... కొత్త ఆలోచనలకు పదును పెట్టండి... సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. సమాజం కోసం ఐ ఫోకస్ మిషన్ పాటు పడుతున్న తీరు ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఈ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వర రావు, ఐ – ఫోకస్ మిషన్ నిర్వాహకులు వాసుదేవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్‌లో రూ.1 కోటి 7 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సికింద్రాబాద్, ఆగస్టు 3 (సాక్ష్యం)...** చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో రూ.1 కోటి 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కళ్యాణ్ పూరి లోని ఇందిరా నగర్, జాహిద్ నగర్ లో మరియు బీరప్ప గడ్డలో భూగర్భ డ్రైనేజీ పనులు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నానని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని చిలుక నగర్ డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు.




## రూట్ నుంచి అంతటి తీవ్ర ప్రతిస్పందనను
# ఊహించలేదు

### జో రూట్ తో వాగ్వాదం పై ప్రసిద్ధ్ కృష్ణ క్లారిటీ

ఓవల్ టెస్టులో భారత యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ మధ్య జరిగిన మాటల యుద్ధం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రసిద్ధ్ కృష్ణ రూట్‌ను కవ్విస్తూ మాట్లాడటం, అందుకు రూట్ తీవ్రంగా స్పందించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.
ఈ ఘటన ఒక వ్యూహంలో భాగమేనని, కానీ రూట్ అంతలా స్పందిస్తాడని తాను ఊహించలేదని ప్రసిద్ధ్ కృష్ణ తెలిపాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ వేస్తున్నప్పుడు జో రూట్ క్రీజులోకి వచ్చాడు. రూట్ ఇంకా పరుగులేమీ చేయకముందే, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఉద్దేశించి కొన్ని మాటలు అన్నాడు. స్టంప్ మైక్‌లో ఆ మాటలు సరిగా వినబడలేదు కానీ, తాను రూట్‌తో మీరు మంచి ఫామ్‌లో ఉన్నారు అని చెప్పానని ప్రసిద్ధ్ కృష్ణ వివరించాడు. ఈ మాటలకు రూట్ కోపంతో బదులివ్వడం చూసి ప్రసిద్ధ్ కృష్ణ ఆశ్చర్యపోయాడు. ఈ ఘటన తర్వాత అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని ప్రసిద్ధ్ కృష్ణతో మాట్లాడారు. అప్పుడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ కూడా అంపైర్‌తో వాదించారు. ఇంగ్లాండ్ అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోతిక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ రూట్‌ను కవ్విస్తే, అతడు ఇలాగే బదులిస్తాడని వ్యాఖ్యానించాడు. రూట్‌ను కవ్వించడం అనేది తమ వ్యూహంలో భాగమేనని ప్రసిద్ధ్ కృష్ణ చెప్పాడు. బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టి వారి దృష్టిని మరల్చడానికి ఇలా చేయడం తనకు అలవాటేనని తెలిపాడు. అయితే, రూట్ లాంటి గొప్ప ఆటగాడు ఇంతలా స్పందిస్తాడని ఊహించలేదని చెప్పాడు. ఈ ఘటన కేవలం ఆటలో భాగమని, రూట్‌తో తనకు మంచి స్నేహం ఉందని కూడా ప్రసిద్ధ్ కృష్ణ స్పష్టం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ కవ్వించిన తర్వాత, రూట్ ఒక బౌండరీ కొట్టి గట్టిగా బదులిచ్చాడు. కానీ, ఆ తర్వాత రూట్ ఎక్కువసేపు క్రీజ్‌లో నిలబడలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో 29 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు, ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.




18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు.సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి.ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారతీయ బౌలర్లలో సిరాజ్ 19వవాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, 49 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్‌దీప్ సింగ్ క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆటలో జట్టును ముందుకు నడిపించే భారీ బాధ్యత ఇప్పుడు యశస్వి జైస్వాల్‌పై ఉంది.

## చరిత్ర సృష్టించిన జో రూట్

### టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక శతకాలు నమోదు

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక శతకాలు నమోదు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. భారత్‌తో ఓవల్ వేదికగా ఆదివారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో 137 బంతుల్లో సెంచరీ సాధించిన జోరూట్ కెరీర్‌లో 39వ టెస్ట్ శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర 38 సెంచరీల రికార్డ్‌ను అధిగమించాడు. భారత్‌తో జరిగిన నాలుగో టెస్ట్‌లోనే సంగక్కర రికార్డ్‌ను సమం చేసిన జోరూట్.. తాజా మ్యాచ్‌లోనూ సెంచరీతో చెలరేగి అతన్ని వెనక్కినెట్టాడు. టెస్ట్‌ల్లో వచ్చిన జోరూట్.. హ్యారీ బ్రూక్(111) సాయంతో జట్టును ఆదుకున్నాడు. నాలుగో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ క్రమంలో జోరూట్ పలు రికార్డ్‌లను తన పేరిట లిఖించుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో భారత్‌పై అత్యధిక సార్లు 500 ప్లస్ రన్స్ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 2021-22లో భారత్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో జో రూట్ 737 పరుగులు చేశాడు. 2014లో భారత్‌తో ఏడు ఇన్నింగ్స్‌ల్లో 518 పరుగులు, తాజా సిరీస్‌లో 500 ప్లస్ రన్స్ చేశాడు. 2012లో నాగ్‌పూర్ వేదికగా




అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్(51), జాక్వస్ కల్లీస్(45), రికీ పాంటింగ్(41) మాత్రమే జోరూట్(39) కంటే ముందున్నారు.ఆఖరి టెస్ట్‌లో 374 పరుగుల లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 106 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి భారత్‌తో జోరూట్ తొలి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌ల్లో విరాట్ కోహ్లీ, సునీల్ గవాస్కర్‌లు రెండేసి సార్లు 500 ప్లస్ రన్స్ చేశాడు. ఓ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లండ్ తరఫున వ్యాలీ హామ్మోండ్, జాక్ హెూబ్స్, కెన్ బార్రింగ్‌టన్ నాలుగేసి సార్లు 500 ప్లస్ రన్స్ చేశారు.

# రసవత్తరంగా ఐదో టెస్ట్

### గెలుపు ముంగిట ఇరుజట్లు

ఇంగ్లండ్, భారత్ మధ్య జరుగుతున్న ఐదో టెస్ట్ రసవత్తరంగా సాగుతోంది.




సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తున్న ఈ మ్యాచ్‌లో విజయం ఇరు జట్లను ఊరిస్తోంది. నాలుగో రోజు ఆట అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది. తొలి సెషన్‌లో టీమిండియా పైచేయి సాధిస్తే.. రెండో సెషన్‌లో ఇంగ్లండ్ దుమ్మురేపింది. ఆఖరి సెషన్‌లో పుంజుకున్న భారత్.. ఇంగ్లండ్‌ను ఉక్కిరి బిక్కిరి చేసింది. మ్యాచ్ రసవత్తరంగా సాగుతున్న సమయంలో సూరీడు ఇంటికెళ్లిపోవడంతో నిర్ణీత సమయం కన్నా ముందే మ్యాచ్‌ను ఆపేయాల్సి వచ్చింది.మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఇంగ్లండ్ 76.2 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. క్రీజులో జెమీ ఓవర్టన్(0 బ్యాటింగ్), జెమీ స్మిత్(2 బ్యాటింగ్) ఉన్నారు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు అవసరం కాగా.. భారత్‌కు నాలుగు వికెట్లు కావాలి. గాయంతో తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయని క్రిస్ వోక్స్.. అవసరమైతే రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. గాయంతోనే బ్యాటింగ్ వచ్చేందుకు జెర్సీ వేసుకొని రెడీగా కనిపించాడు. దాంతో టీమిండియా విజయానికి నాలుగు వికెట్లు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది.బ్యాడ్ లైట్ టీమిండియాకు బ్యాడ్ లక్‌గా మారగా.. ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతో బంతి రెండు వైపులా స్వింగ్ అయ్యింది. ఆట సజావుగా సాగి ఉంటే టీమిండియా బౌలర్లకు అడ్వాంటేజ్‌గా మారేది. నాలుగు ఓవర్ల తర్వాత కొత్త బంతి వచ్చేది. అప్పుడు బంతి మరింత స్వింగ్ అయ్యేది. కానీ బ్యాడ్ లైట్ టీమిండియా కొంపముంచింది. స్వింగ్ కండిషన్స్ భారత బౌలర్లు చెలరేగి ఇంగ్లండ్ బ్యాటర్ల పని పట్టేవారు.374 పరుగుల లక్ష్యచేధనలో భాగంగా 50/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. 76 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న బెన్ డకెట్(54)ను ప్రసిద్ధ్ కృష్ణ ఔట్ చేయగా.. కెప్టెన్ ఓలీ పోప్(27)ను సిరాజ్ స్టన్నింగ్ డెలివరీతో ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. పోప్ రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్, జో రూట్ ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు.19 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకున్న సిరాజ్.. సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ తొక్కాడు. ఈ అవకాశంతో చెలరేగిన బ్రూక్.. టీమిండియా(98 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్స్‌లతో 111)ను శతక్కొట్టాడు. అతన్ని ఆకాష్ దీప్ ఔట్ చేయడంతో నాలుగో వికెట్‌కు నమోదైన 195 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆఖరి సెషన్ ఆరంభంలోనే జో రూట్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.ఆకాష్ దీప్ వేసిన 69వ ఓవర్ తొలి బంతికి క్విక్ సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకున్నాడు. జోరూట్‌కు కెరీర్‌లో ఇది 39వ సెంచరీ. ఇంగ్లండ్ విజయమే లాంఛనమే అనుకుంటున్న తరుణంలో ప్రసిధ్ కృష్ణ తన వరుస ఓవర్లలో జాకోబ్ బెతెల్(5), జో రూట్(105)లను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. జాకోబ్ బెతెల్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన ప్రసిధ్.. జోరూట్‌ను కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్, ప్రసిధ్ కట్టడిగా బౌలింగ్ చేయడంతో జెమీ స్మిత్, ఓవర్టన్ తడబడ్డారు. ఈ క్రమంలోనే బ్యాడ్ లైట్‌తో మ్యాచ్ ఆగిపోయింది. ఆ తర్వాత వర్షం రావడంతో నాలుగో రోజు ఆటను ముగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఫీల్డింగ్‌లో సిరాజ్ ఘోర తప్పిదం

సిరాజ్.. ఫీల్డింగ్‌లో ఘోర తప్పిదం చేశాడు. దాంతో ఇంగ్లండ్ డేంజరస్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను అద్భుతంగా అందుకున్న సిరాజ్.. సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ తొక్కాడు. బౌండరీ లైన్‌కి దగ్గరగా ఉన్నాననే విషయాన్ని మరిచి ఈ ఘోర తప్పిదం చేశాడు. దాంతో వికెట్ కావాల్సిన బంతి సిక్సర్‌గా మారింది.నాలుగో రోజు ఆట తొలి సెషన్‌లో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా 35వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రసిధ్ కృష్ణ వేసిన ఈ ఓవర్ తొలి బంతిని హ్యారీ బ్రూక్ ఫైన్ లెగ్ దిశగా భారీ షాట్ ఆడాడు. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న సిరాజ్ ఈ బంతిని అద్భుతంగా అందుకున్నప్పటికీ బ్యాలెన్స్ చేసుకోలేకపోయాడు. అంతేకాకుండా బౌండరీ లైన్‌కు దగ్గరగా ఉన్నాననే విషయం మరిచిపోయాడు. బౌండరీ లైన్ తొక్కగానే షాక్‌కు గురైన సిరాజ్.. తలను పట్టుకున్నాడు. మరోవైపు సిరాజ్ క్యాచ్ పట్టడంతో సంబరాలు




చేసుకున్న ప్రసిధ్.. చివరకు అసలు విషయం తెలుసుకొని తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఈ అవకాశంతో హ్యారీ బ్రూక్ చెలరేగుతున్నాడు.374 పరుగుల లక్ష్యచేధనలో భాగంగా 50/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న బెన్ డకెట్(54)ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. కెప్టెన్ ఓలీ పోప్(27)ను సిరాజ్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన జోరూట్(23 బ్యాటింగ్), హ్యారీ బ్రూక్(38 బ్యాటింగ్) నిలకడగా ఆడుతున్నారు.ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు ఇప్పటికే 58 పరుగులు అజేయంగా జోడించారు.

## ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనత

### చరిత్ర సృష్టించిన మహమ్మద్ సిరాజ్

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనతను అందుకున్న భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జస్‌ప్రీత్ బుమ్రా రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా సిరాజ్(4/86) ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా వకార్ యూనిస్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక నాలుగు వికెట్ల ఘనతను అందుకున్న ఆసియా బౌలర్‌గా కూడా నిలిచాడు.వకార్ యూనిస్ ఇంగ్లండ్ గడ్డపై 6 సార్లు నాలుగు వికెట్ల ఘనతను అందుకున్నాడు. సిరాజ్ ఐదు సార్లు నాలుగు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా నాలుగు సార్లు నాలుగు వికెట్ల ఘనతను సాధించాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయి అందుకున్న సిరాజ్.. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 118 వికెట్లు తీసిన సిరాజ్.. వన్డేల్లో 71, టీ20ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 203 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ 201 వికెట్ల రికార్డ్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 46 వికెట్లు తీసిన సచిన్.. వన్డేల్లో 154, టీ20ల్లో ఓ వికెట్ పడగొట్టాడు.ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ కీలక వికెట్లు పడగొట్టాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్‌లను పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు సిరాజ్ 9 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన ఏకైక పేస్ బౌలర్ కూడా సిరాజే. ఇంగ్లండ్ తరఫున క్రిస్ వోక్స్ ఐదు టెస్ట్‌లు ఆడగా.. చివరి మ్యాచ్ మధ్యలోనే గాయంతో దూరమయ్యాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.



సాక్ష్యం
CINEMA
హైదరాబాద్
సోమవారం 04 ఆగస్టు 2025
8

# కింగ్‌డమ్' సినిమాకి వచ్చినంత పేరు నాకు ఎప్పుడూ రాలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది.

అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన సత్యదేవ్, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**'కింగ్‌డమ్' లాంటి భారీ సినిమాలో శివ అనే పవర్ ఫుల్ రోల్ చేశారు.. స్పందన ఎలా ఉంది?**

ఇప్పటిదాకా ఈ సినిమాకి వచ్చినన్ని ఫోన్ కాల్స్ నాకు ఎప్పుడూ రాలేదు. మొదటి షో నుంచి అందరూ ఫోన్లు చేసి అభినందిస్తూనే ఉన్నారు. గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుండా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను. అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. బ్లఫ్ మాస్టర్ సినిమాకి నాకు పేరొచ్చింది కానీ, అది జనాల్లోకి వెళ్ళడానికి సమయం తీసుకుంది. భారీతనం, విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వంటి అంశాలు తోడై.. 'కింగ్‌డమ్' సినిమా తక్కువ సమయంలోనే ఎక్కువమందికి చేరువైంది. నేను చాలా చాలా సంతోషంగా ఉన్నాను.

**శివ పాత్ర మీ దగ్గరకు ఎలా వచ్చింది?**

శివ పాత్ర కోసం మొదట గౌతమ్ నా పేరే రాసుకున్నారట. కానీ, ఏవో కారణాల వల్ల నన్ను సంప్రదించలేదు. మధ్యలో వేరే నటులతో కూడా చేద్దామనుకున్నారు. సరిగ్గా షూటింగ్ కి వెళ్ళడానికి కొద్దిరోజుల ముందు గౌతమ్ నన్ను కలిసి ఈ కథ చెప్పారు. కథ నాకు విపరీతంగా నచ్చి, వెంటనే సినిమా చేస్తున్నాని చెప్పాను. అప్పుడు గౌతమ్ 'శివ పాత్ర కోసం నేను మొదట ఎవరి పేరు రాసుకున్నానో.. వాళ్ళతోనే చేస్తుండటం సంతోషంగా ఉంది' అని చెప్పారు. 'మనం తినే ప్రతి మెతుకు మీద మన పేరు రాసి ఉంటుంది' అంటారు కదా.. అలాగే ఏ పాత్ర ఎవరు చేయాలనేది కూడా రాసి పెట్టి ఉంటుందేమో అనిపించింది.

**ఈ సినిమాలో మీ యాక్షన్ సీన్స్ కి అద్భుతమైన స్పందన రావడం ఎలా అనిపించింది?**

ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాను. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్ కి అంత మంచి స్పందన వస్తోంది.

**ఈ చిత్రంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సీన్ ఏంటి?**

విజయ్ నా తమ్ముడు అని తెలిసిన తర్వాత జైల్లో మా ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుంది. తమ్ముడంటే మనసులో ఎంతో ప్రేమ ఉన్నా.. పైకి మాత్రం అది పూర్తిగా చూపించకూడదు. ఎందుకంటే తమ్ముడు 'నాతో ఉండిపోతాను' అంటాడనే భయం నాలో ఉంటుంది. అసలు గౌతమ్ నా పాత్రను రాసిన తీరే అద్భుతంగా ఉంది. ఓ వైపు తమ్ముడు, మరోవైపు దివి ప్రజలు, ఇంకో వైపు ఒక నిజం తెలుసు కానీ ఎవరికీ చెప్పలేడు. ఇలా ఆ పాత్ర చుట్టూ ఎంతో ఎమోషన్ ఉంది. అందుకే డ్రామా అంతలా పండింది. సినిమాలో ఫిజికల్ గా ఛాలెంజింగ్ అనిపించిన సీన్ మాత్రం ప్రీ క్లయిమాక్స్ ఎపిసోడ్. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూశాక.. ఆ కష్టమంతా మరిచిపోయాను.

**సినిమాలో ఉన్న హైలైట్స్ లో బోట్ సీక్వెన్స్ కూడా ఒకటి.. దాని గురించి చెబుతారా?**

ఆ సీక్వెన్స్ కోసం కూడా చాలా కష్టపడ్డాము. నిజానికి నాకు బోట్ డ్రైవ్ చేయడం రాదు. కానీ, నన్ను నమ్మి విజయ్ బోట్ లో కూర్చోవాలి. ఆ నీటి ప్రవాహానికి తగ్గట్టుగా దానిని నడపాలి. కుడి వైపుకి తిప్పితే ఎడమ వైపుకి వెళ్తుంది.. ఎడమ వైపుకి తిప్పితే కుడి వైపుకి వెళ్తుంది. మొదట చాలా భయం వేసింది. ఆ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో కొన్ని ప్రమాదాల నుంచి కూడా బయటపడ్డాము. ఓసారి చెట్ల కొమ్మల్లోకి వెళ్ళిపోయాము, మరోసారి చెట్టు మీద పడబోయింది. దాంతో బాగా ప్రాక్టీస్ చేసిన తర్వాత ఆ బోట్ నడిపాను.

**మురుగన్ పాత్ర పోషించిన వెంకటేష్ గురించి?**

ఈ సినిమాలో విజయ్ కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్ కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు.

**విజయ్ దేవరకొండ గారి గురించి?**

విజయ్ తో నాకు అంతకముందు పరిచయం లేదు. కలిసిన తర్వాత తెలిసింది విజయ్ చాలా మంచి వ్యక్తి అని. తక్కువ సమయంలోనే మా ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. విజయ్ ని నేను నిజంగానే ఒక బ్రదర్ లా ఫీల్ అయ్యాను. విజయ్ అంత మంచి వ్యక్తి కావడం, నాతో అంత మంచిగా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. అలాగే, విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది.

**నిర్మాత నాగవంశీ గారి గురించి?**

నాగవంశీ గారు గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ గారు తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. వంశీ గారంటే నాకెప్పుడూ గౌరవం ఉంటుంది.

**శివ పాత్రకు ఇంత పేరు రావడానికి కారణం?**

మనం బాగా నటించినంత మాత్రాన మనకి బాగా పేరు రావాలని లేదు. ఆ పాత్రను రాసిన తీరు బాగుంటే.. అప్పుడు మన నటనకు ఎక్కువ పేరు వస్తుంది. శివ పాత్రను గౌతమ్ అద్భుతంగా మలిచారు. ఆ పాత్రలో ఎన్నో లేయర్లు ఉన్నాయి. ప్రేక్షకులు ఆ పాత్రలో ఉన్న ఎమోషన్ కి కనెక్ట్ అయ్యి.. ట్రావెల్ అవుతున్నారు. గౌతమ్ యొక్క అంత అందమైన రచన వల్లే.. నా పాత్రకు ఇంత పేరు వచ్చింది.

**ఈ సినిమాకి మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?**

ఒక్కరిని కాదు. చాలామంది ప్రశంసించారు. ముఖ్యంగా పలువురు సినీ ప్రముఖులు ఫోన్లు చేసి నన్ను అభినందించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.

**తదుపరి ప్రాజెక్ట్ లు?**

అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్ లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఫుల్ బాటిల్' అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి.



# సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు 'డేంజర్' అంటూ డ్రగ్స్‌పై హీరో కృష్ణసాయి పోరాటం

విద్యార్థులు గంజాయి కోరల్లో చిక్కుతున్నారు. పుస్తకాలు ఉండాల్సిన వారి బ్యాగుల్లో మాదక ద్రవ్యాలు దర్శనమిస్తున్నాయి. డిగ్రీలు పూర్తి చేయకముందే డ్రగ్స్ కి బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉద్యోగాలు చేయాల్సిన వయసులో మత్తు అనే ఊబిలో కూరుకు పోతున్నారు. ఇదేంటని అడిగిన తల్లిదండ్రులపై దాడులు చేసే పశు ప్రవర్తనలకు దిగజారి పోతున్నారు. ప్రశ్నించిన వారిపై పగ పెంచుకుంటున్నారు. మత్తుకు బానిసై ముఠాగా ఏర్పడి విక్రయాలు సైతం జరుపుతున్నారు. అదే మత్తులో హత్యలు, అత్యాచారాల వంటి ఆరాచకాలు ఎన్నో. అలాంటి డ్రగ్స్‌ను అరికట్టేందుకు తనవంతు బాధ్యతగా హీరో కృష్ణసాయి ప్రచార చిత్రాలను తీస్తున్నారు.

డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందించిన హీరో కృష్ణసాయి పలు ప్రచార చిత్రాలను రూపొందిస్తున్నారు. కృష్ణ సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్మాణంలో 'ఓ యువతా నీ గమ్యం ఎటు వైపు?' అనే సందేశంతో రూపొందించిన ప్రచార వీడియోకు మంచి స్పందన లభించింది.

ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆవరణలో హీరో కృష్ణసాయి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ.. "తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు, మా బాధ్యతగా డ్రగ్స్‌పై ఓ చైతన్యపూరిత గీతాన్ని రూపొందించాం. గవర్నర్లు, పోలీస్ విభాగంతో పాటు, సామాజిక మాధ్యమాల్లోనూ ప్రశంసలు వెల్లువెత్తాయి. ప్రతి సినిమాకి ముందు 'స్మోకింగ్ డేంజర్' అని హెచ్చరికలు చేసే మెసేజ్ వలన యువతలో అవగాహన కలిగడంతో సిగరెట్, తంబాకు, గుట్కా వినియోగం బాగా తగ్గిపోయింది, సినిమా మాధ్యమం వల్ల ప్రజలు ప్రభావితం అవుతారు. అందుకే ఇప్పుడు డ్రగ్స్‌పై అవగాహన



పెంచేందుకు మేం రూపొందించిన పాటను 'డేంజర్' అనే సినిమాలోనిది. ఈ సినిమా యువతను మార్పు దిశగా నడిపిస్తుందని నమ్మకం ఉంది," అని అన్నారు. ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన చిత్రాలు, ఉద్యమాలు ముందుకు వెళ్లాలంటే మీడియా మద్దతు కీలకం, అందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలి," అంటూ మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు హీరో కృష్ణసాయి.

ఇటీవల డ్రగ్స్‌పై పాట రూపొందించిన హీరో కృష్ణసాయి అందులో నటించారు. ఈ ప్రచార చిత్రానికి ప్రముఖుల నుంచి ప్రశంసలు వచ్చాయి. అప్పటి గవర్నర్లు తమిళసై, దత్తాత్రేయ, కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఐపిఎస్, ఇంటెలిజెన్స్ ఐజి సుమతి, అదనపు డీజీపీ జిహెచ్‌పి రాజు, నార్కోటిక్ బ్యూరో చీఫ్ అదనపు డిజిపి సందీప్ శాండిల్య, ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను ఈ డ్రగ్స్ పాటను వీక్షించి హీరో కృష్ణసాయిని అభినందించారు.

# సూపర్ స్టార్ రజనీకాంత్, కింగ్ నాగార్జున, లోకేష్ కనగరాజ్, సన్ పిక్చర్స్ 'కూలీ' పవర్ ప్యాక్డ్ గూస్ బంప్స్ ట్రైలర్ రిలీజ్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (LCU)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్ఠాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. 'చికిటు', మోనికా సాంగ్, పవర్ హౌస్ పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.
"ఒకడు పుట్టగానే వాడు ఎవడి చేతిలో చావాలో తలమీద రాసిపెట్టి ఉంటుంది"అనే నాగార్జున పవర్ ఫుల్ డైలాగ్ తో మొదలైన ట్రైలర్ పవర్ ప్యాక్డ్ మూమెంట్స్ తో గూస్ బంప్స్ తెప్పించింది.
'అడుగు పెడితే విజలు మోగులే' అనే పవర్ ఫుల్ బీజీఎంతో దేవా పాత్రలో రజనీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. రజనీకాంత్ స్వాగ్ ఆడియన్స్ మెస్మరైజ్ చేసింది. డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు అదిరిపోయాయి.
నాగార్జున లుక్ ఆడియన్స్ ని చాలా సర్ ప్రైజ్ చేసింది, నెవర్ బిఫోర్ అవతార్ లో కనిపించారు నాగార్జున. ఆయన క్యారెక్టర్ సినిమాలో ఎంత పవర్ ఫుల్ గా వుంటుందో ట్రైలర్ తెలియజేసింది.
సూపర్ స్టార్ అమీర్‌ఖాన్, సూపర్ స్టార్ ఉపేంద్ర ఎంట్రీలు అదిరిపోయాయి.
సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్ పాత్రలు చాలా ఆసక్తికరంగా వున్నాయి.
డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కూలీ కోసం చేసిన వరల్డ్ బిల్డింగ్ అద్భుతంగా వుంది. ఆయన టేకింగ్ నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.
అనిరుధ్ బ్యాగ్రౌండ్ నెక్స్ట్ లెవల్ లో చేశారు. గూస్ బంప్స్ బీజీఎం ఇచ్చారు.
గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ ఎక్స్ ట్రార్డినరీ వుంది. విజువల్స్ చాలా గ్రాండియర్ గా వున్నాయి.
కలానిధి మారన్ సన్ పిక్చర్స్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో ఉన్నాయి. ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ నెక్స్ట్ లెవల్ లో వుంది. ట్రైలర్ చాలా పవర్ ప్యాక్డ్ గా వుంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలని డబుల్ చేసింది.
డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ జమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది.ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా పద్మశ్రీ శివమణి, మీడియా దిగ్గజం విజయ్ దర్డాకు డాక్టరేట్ ప్రదానం



మోహన్ బాబు విశ్వవిద్యాలయం (MBU) రెండో గ్రాడ్యుయేషన్ డే తిరుపతిలో శనివారం (ఆగస్ట్ 2) నాడు ఘనంగా జరిగింది. ఈ వేడుక ప్రముఖులు, గ్రాడ్యుయేట్లు, గౌరవనీయ అతిథుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర పౌర విమానయాన మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు శ్రీ ప్రఫుల్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఎం.బి.యు ఛాన్సలర్, శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (SVET) చైర్మన్ డాక్టర్ ఎం. మోహన్ బాబు, ఎం.బి.యు ప్రో-ఛాన్సలర్ శ్రీ విష్ణు మంచు, గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కు సంయుక్తంగా డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ వేడుకలో ఎస్వీఈటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వినయ్ మహేశ్వరి, ట్రస్ట్ నాయకత్వంలో కీలక సభ్యురాలు శ్రీమతి విరానికా మంచు కూడా పాల్గొన్నారు.

1992లో స్థాపించిన శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ దక్షిణ భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన విద్యా సంస్థల్లో ఒకటిగా ఎదిగింది. 33 సంవత్సరాలకు పైగా, ఈ ట్రస్ట్ విభిన్న రంగాలలోని వేలాది మంది విద్యార్థుల్ని ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చి దిద్దింది. ఈ విద్యాలయానికి వ్యవస్థాపకుడు అయిన డాక్టర్ మోహన్ బాబు నటుడిగా ఎంత ఎత్తుకు ఎదిగారో.. విద్యా వేత్తగానూ అంతే స్థాయికి ఎదిగారు. ప్రపంచ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే అతని దార్శనికతను ఇప్పుడు అతని కుమారుడు శ్రీ విష్ణు మంచు ముందుకు తీసుకు వెళ్తున్నారు.

గౌరవ డాక్టరేట్లు ప్రదానం సమాజానికి వారి అసాధారణ కృషికి గుర్తింపుగా, మోహన్ బాబు విశ్వవిద్యాలయం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వ్యక్తులలో ఇద్దరికి గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేసింది.

లోక్‌మత్ మీడియా గ్రూప్ చైర్మన్ శ్రీ విజయ్ దర్డాకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈయన ఒక అనుభవజ్ఞుడైన పాత్రికేయుడు. మూడుసార్లు రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ దర్డా పత్రికా స్వేచ్ఛ, విద్య, ప్రజాస్వామ్య సంస్కరణలను తీసుకు వచ్చిన శక్తివంతమైన న్యాయవాది. మహారాష్ట్రలోని అత్యంత ప్రభావవంతమైన మీడియా సంస్థకు ఈయన అధినేత.

పద్మశ్రీ శివమణికి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. చెన్నై నుండి వచ్చిన శివమణి ఈ తరంలోని అత్యుత్తమ పెర్కషన్ వాద్యకారులలో ఒకరిగా ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించుకున్నారు. అంతర్జాతీయ కచేరీలు, ఎ.ఆర్. రెహమాన్‌తో ప్రోగ్రాంలు, ఇతర ప్రదర్శనలతో శివమణి భారతీయ లయ, కళాత్మకత రంగాల గొప్పదనాన్ని చాటి చెబుతున్నారు. ఈ గౌరవ డిగ్రీలను ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో-ఛాన్సలర్ శ్రీ విష్ణు మంచు ప్రదానం చేశారు. ఇది MBUకి గర్వకారణం.

పెన్ స్టేట్ యూనివర్సిటీతో అంతర్జాతీయ విద్యా సహకారం ఈ వేడుకలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం USAలోని పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ (పెన్ స్టేట్)తో చేసుకున్న ఉమ్మడి-డిగ్రీ భాగస్వామ్యాన్ని కూడా ప్రకటించారు. ఓ ఫారిన్ యూనివర్సిటీతో భాగస్వామ్యం పెట్టుకున్న ఏకైక, మొదటి యూనివర్సిటీగా ఎం.బి.యు నిలిచింది. ఈ ప్రత్యేకమైన విద్యా సహకారం MBU విద్యార్థులకు అమెరికాలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకదాని ద్వారా ప్రపంచవ్యాప్తంగా నాలెడ్జ్, పరిశోధన మార్గాలు, డ్యుయల్ డిగ్రీ ఎంపికలతో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లను కొనసాగించే అవకాశాన్ని అందిస్తుంది. మోహన్ బాబు విశ్వవిద్యాలయం భారతీయ విద్యలో కొత్త ప్రమాణానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.
ఇక్కడ సంప్రదాయం సాంకేతికతను కలుస్తుంది. ఈ విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేట్లను మాత్రమే కాకుండా.. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆవిష్కర్తలు, నాయకులు, మార్పును సృష్టించేవారిని తయారు చేస్తోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756